




www.aksharamtelugudaily.com

సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 9 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 252 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

ఇబ్బందుల్లో వరి రైతులు



# ఏడాదిలోనే రికార్డులు సృష్టించాం : సీఎం రేవంత్



**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సీఎం రేవంత్ ప్రజలకు ఓపెన్ లెటర్ రిలీజ్ చేశారు. తెలంగాణలో మీ సొంత ప్రభుత్వం ప్రజాపాలన మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నేను కొన్ని విషయాలు పంచుకోవాలనుకుంటున్నా అని అందులో పేర్కొన్నారు.

ఆదివారం సీఎం రేవంత్ ఎక్స్ వేదికగా చేసిన ఈ ట్వీట్‌ను తెలంగాణ సీఎంవో రీ ట్వీట్ చేసింది. ఇక.. సీఎం రేవంత్ పేర్కొన్న దాంట్లో ఈ మొదటి సంవత్సరంలో వ్యవసాయ రుణాల మాఫీ, పంట బోనస్, ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల్లో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాలు, కుల గణన, పర్యావరణ కేంద్రీకృత పట్టణాభివృద్ధి విధానాలు ఇతర ప్రభుత్వాల వంటి అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరగుతోందన్నారు.

# టి ఫైబర్ ట్రెండ్ సెట్టర్..

## లెన్స్‌కార్ట్ భారీ పెట్టుబడులు



**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

ఇంట్లోనే మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించడానికి అవకాశం కల్పించే టీ ఫైబర్ సేవలను ఆదివారం ఐటీశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రారంభించారు. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో కియోస్క్‌లు ఏర్పాటు చేస్తుంది. ఈ యాప్ ఆవిష్కరణతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ ఇంటర్నెట్ అందించేందుకు ఉద్దేశించిన టీఫైబర్ ప్రాజెక్టును ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రారంభించింది. దీని ద్వారా ప్రభుత్వ విద్యాలయాలతో పాటు తొలి ఏడాది 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్‌బ్యాండ్ అందించనుంది.

# బీజేపీలో నక్సలైట్లు లేరా?

## మంత్రి సీతక్క

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
బీజేపీలో నక్సలైట్ల భావాజాలం ఉన్న వారు లేరా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. ఆదివారం మహబూబాబాద్ లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నక్సలైట్ వ్యక్తులు ఉన్నారని అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, వాళ్ల పార్టీలో ఉన్న నక్సలైట్ల గురించి ఏమి చెబుతారన్నారు. పశ్చిమబెంగాల్ లో నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తులకు కూడా ఎంపీ, ఎమ్మెల్యేల టికెట్లు ఇచ్చారు కదా అని బండి సంజయ్ ని నిలదీశారుఈటెల రాజేందర్, బుడిగ శోభ తోపాటు మరికొందరు నక్సలిజం భావాజాలం కలిగిన వ్యక్తులు అని గుర్తు చేశారు. ఎవరి దయాదాక్షిణలు లేకుండా%ా%తాను నాలుగు సార్లు ములుగు ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో గెలుపొందినట్లు మంత్రి సీతక్క అన్నారు. ఎవరి దయాదాక్షణాల మీద ఆధారపడకుండా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యానని చెప్పారు.ఇలాంటి మాటలు తనను చాలా బాధ కలిగిస్తుందని అన్నారు. ఒకవేళ తననే టార్గెట్ గా బండి సంజయ్ మాట్లాడాలి అనుకుంటే తన పేరు పెట్టి మాట్లాడాలని సూచించారు.



# రైతు భూములకు పూర్తి భద్రత..

## ధరణి పోర్టల్ ప్రక్షాళన : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
భూములున్న రైతులకు, ఆసాములకు భద్రత కల్పించే విధంగా ధరణి పోర్టల్ ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం సెక్రెటేరియట్‌లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ధరణిపై కమిటీ రిపోర్టు ఆధారంగా ఎలా ప్రక్షాళన చేయాలి, భూములున్న ఆసాములకు, రైతన్నలకు భద్రత ఎలా కల్పిస్తామో అని ఆలోచన చేసి ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తనకు నోటిసుకు వచ్చిన ఓ సమస్యను పరిష్కరించానని చెప్పారు. గతంలో ధరణి పోర్టర్‌లో ఎవరి భూములు



# ట్యాంక్ బండ్ వద్ద ఎయిర్ షో

## వీక్షించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
ప్రజా పాలన ప్రజా విజయోత్సవా వేడుకల్లో భాగంగా ఈరోజు (ఆదివారం) ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఎయిర్ షో నిర్వహించారు.ఈ ఎయిర్ షో కి సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, వీవీఐపీలు, వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు.కాగా, భారత వైమానిక దళానికి చెందిన సూర్యకిరణ్‌కు చెందిన తొమ్మిది విమానాలు ఈ ఎయిర్ షో పాల్గొని వైమానిక విన్యాసాలను ప్రదర్శించాయి. అద్భుతమైన విన్యాసాలను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీరి విన్యాసాలు ఆశ్చర్యపోయారు.





# ఆ రెండు పార్టీలు ఒక్కటే..

## మంత్రి పొన్నం

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**
బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, రెండూ ఒక్కటేనని వాళ్ళు ఇచ్చిన ప్రజెంటేషన్ చార్జిషీట్ పార్టీలు మాకు ఇచ్చిన రిప్రజెంటేషన్‌గా భావించి వాటిని కూడా పరిశీలిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై బీఆర్ఎస్, బీజేపీలు చార్జ్‌షీట్‌లు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ స్పందించారు. ప్రతిపక్షాలు ఇచ్చింది చార్జిషీట్ కాదు రిప్రజెంటేషన్‌గా భావిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

కానీ దురదృష్టకరం ఏంటి అంటే ఏడాది కాలం పరిపాలన తర్వాత ఇవాళ మమ్మల్ని విమర్శించిన చార్జిషీట్ ఫైల్ చేసిన బాగుంటుండే అని అభిప్రాయపడ్డారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మళ్ళీ సంవత్సరం కాగానే చార్జిషీట్ అని ఇస్తే ఇది భావ్యం కాదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నెలకు ప్రభుత్వం ఎలా నడుస్తుందని, పిల్లి శాపనార్థాలు పెట్టారని, ప్రభుత్వాన్ని కూల గొడతామన్నారని తెలిపారు. ఇద్దరు కలిసి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తప్పకుండా వాళ్ళు ఇచ్చిన చార్జిషీట్ అంశాలు ప్రజా సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. చార్జిషీట్ అంశాలను పరిశీలించి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు.



# పాక్‌కు బంగ్లా మరింత చేరువ!

సెక్యూరిటీ క్లియరెన్స్ లేకుండానే పాక్ పౌరులకు వీసా
కరాచీ నుంచి చిట్టగాంగ్‌కు నేరుగా రవాణా నౌకలకు అనుమతి



న్యూఢిల్లీ/ఢాకా, డిసెంబరు 8: పాకిస్థాన్ మారణహోమాలను అడ్డుకుని.. తన ఆవిర్భావానికి సహకరించిన భారత్ భద్రతకే బంగ్లాదేశ్ ఇప్పుడు ముప్పు తలపెడుతోంది. పాక్‌కు నానాటికీ చేరువవుతూ దానిని సంతృప్తిపరిచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ వీసా కోసం దరఖాస్తు చేసుకునే పాక్ పౌరులు భద్రతాపరమైన నిరభ్యంతర పత్రాన్ని తీసుకోవాలన్న నిబంధనను తీసివేసింది. పాక్‌లోని కరాచీ నుంచి బంగ్లాలోని చిట్టగాంగ్ వరకు సరుకు రవాణా నౌకలను నేరుగా అనుమతించాలని కూడా బంగ్లాదేశ్ నిశ్చయించింది. దీనివల్ల పాక్ ఉగ్రవాద సంస్థల నేతలు యథేచ్ఛగా బంగ్లాలోకి అడుగుపెట్టి.. తనను నష్టపరిచే కార్యకలాపాలు చేపడతారని భారత్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. కాగా, ఇస్కాన్ భక్తులకు ఇస్లామిక్ ఛాందసవాదుల నుంచి బెదిరింపులు పెరుగుతున్నాయని ఇస్కాన్ ప్రతినిధి రాధారామ్ దాస్ అన్నారు.

# ఏడాదిలోనే రికార్డులు సృష్టించాం : సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌లో ప్రధానంగా మహిళా సంక్షేమం, రైతులు, హౌసింగ్, ఆర్థిక వృద్ధి, పట్టణాభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, కుల గణన వంటి అంశాలున్నాయి. కాగా, మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు, ఉచిత డొమెస్టిక్ పవర్ (200 యూనిట్ల వరకు), ?500 వంట గ్యాస్ సిలిండర్ అందించినట్టు తెలిపారు.

25 లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ, ?21,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఎంఎస్?పీ కంటే ఎక్కువ ఉన్న సన్న బియ్యం క్వింటాల్‌కు ?500 బోనస్ అందించినట్టు తెలిపారు. అంతేకాకుండా రైతులకు 24/7 ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు పేర్కొన్నారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు చేపట్టామని, దీనికి వేగవంతంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

ఒక్క ఏడాదిలో యువతకు 55,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు. ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలను సృష్టించామని సీఎం పేర్కొన్నారు. 12 ఏళ్లలో అత్యల్ప నిరుద్యోగిత రికార్డు సాధించామన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, డ్రగ్స్? వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టామని, స్కిల్స్? విశ్వవిద్యాలయం, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం వంటివి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు.

తొమ్మిది నెలల్లో రెట్టింపు ఎఫ్‌డీఐలు తీసుకొచ్చామని, 11 నెలల్లో మొత్తం పెట్టుబడులు కూడా 200 శాతానికి పైగా పెరిగాయన్నారు. క్లైమేట్ క్రైసిస్ సవాళ్లను ఎదుర్కొనేందుకు అర్బన్ రీఇమాజినేషన్ ప్రోగ్రామ్‌ను చేపట్టేందుకు దేశంలో హైదరాబాద్‌ను మొదటి నగరంగా మార్చినట్టు తెలిపారు. భారీ వృద్ధి, జీవన సౌలభ్యాన్ని నిర్ధారించడానికి ఫ్యూచర్ సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, రేడియల్ రోడ్లు, మెట్రో రైల్ తదుపరి దశ.. భారతదేశపు మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీతో సహా అనేక ఇతర ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించనున్నట్టు తెలిపారు.

దేశపు మొట్టమొదటి సమగ్ర కుల సర్వే చేపట్టామని, తెలంగాణ పౌరుల నుంచి పెద్ద ఎత్తున సానుకూలత లభించిందని సీఎం తెలిపారు.

ట్రాన్స్‌జెండర్ మార్షల్స్ ద్వారా ట్రాఫిక్‌ను నిర్వహించే భారతదేశపు మొదటి నగరంగా హైదరాబాద్ అవతరించబోతోందని సీఎం తెలిపారు. ప్రజాస్వామ్యం, ఉదారవాద విలువలను పునరుద్ధరించామని, డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలను తమకు అప్పగించిన తెలంగాణ ప్రజలందరికీ, వారి నమ్మకానికి మరోసారి కృతజ్ఞతలు అంటూ సీఎం రేవంత్? ట్వీట్?లో పేర్కొన్నారు.

# రైతు భూములకు పూర్తి భద్రత..

ఉన్నాయో చూసుకోవడానికి అవకాశం లేకపోయిందని అన్నారు. తాను రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎవరి భూములు వారు చూసుకునే విధంగా మార్పు చేశామన్నారు.

పెండింగ్ లో 60,000 దరఖాస్తులు

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 49800 దరఖాస్తులు పరిష్కరించామని, ఇంకా 60,000 దరఖాస్తులను వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు తిరస్కరిస్తే కారణాలు చెప్పే వారు కాదని, ఇప్పుడు ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించినా కారణం తెలియజేయాలని అధికారులను ఆదేశించడమైంది.

10, 254 రెవెన్యూ గ్రామాలు

గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు. ఎవరో ఒకరు మాట వినలేదని గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారు. రాష్ట్రంలో 10, 254 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అన్నారు. రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ భూములు కాపాడటానికి, అలాగే రైతులు భూములను గుర్తించే విధంగా రెవెన్యూ గ్రామానికి ఒక ఉద్యోగిని నియమిస్తామని తెలిపారు. దీనివల్ల రైతులు, పేదలకు ఉపయోగపడుతుందని చెప్పారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 20 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహబంధం







కరీంనగర్/ చిగురుమామిడి/ డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు చేసే అల్లరి, మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు వివరాల్లోకెళితే. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి 2003-04 పూర్వ విద్యార్థులు, ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 20సంవత్సరాల తర్వాత, వారు వారి మిత్రులతో, మరియు వారి కుటుంబాలతో కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన ను వెలిగించి కార్యక్రమానికి ప్రారంభించారు. అనంతరం మృతి చెందిన పూర్వ విద్యార్థులు శంకరి అశోక్, జెల్ల రాజు ఒక నిమిషం పాటు మౌనం పాటించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి జీవితంలో సాధించిన విజయా కష్టాల గురించిచర్చించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చి దిద్దిన గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లంకి రవి, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రమణయ్య, సుధాకర్ రెడ్డి, నారాయణ, కోహెడ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రమేష్, ఎండి. ఖలిలోద్దీన్, గట్టు రమేష్, అన్నపూర్ణ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారితోపాటు ఆఫీస్ సబార్డినేటర్స్ సుతారి ఎల్లమ్మ, కనకయ్య, కూడా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుడికందుల దాసు, మొలుగురి రమేష్, అందే చంద్రమౌళి, స్వామి, నడి గోట్టు జితేందర్, మట్టెల తిరుపతి, బత్తిని రాజు, జూపల్లి సదానందం, రమేష్, కూన శంకర్, వేముల కిషోర్, బత్తిని స్వప్న, సుధాగోని జ్యోతి, దుస్సా ఝాన్సీ, కంతల గౌరిశా, రజిత, సుమలత, అంజలి, రేణుక, అనిత తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జీడిపల్లి క్యాంప్‌పై మళ్లీ మావోయిస్టుల దాడి

**మూడు రోజుల్లో రెండోసారి.. బీజీఎల్స్‌తో కాల్పులు.. గాయపడ్డ ముగ్గురు జవాన్లు**

బీజాపూర్‌లో ఇన్‌ఫార్మర్ నెపంతో మహిళ హత్య

చర్ల, డిసెంబరు 8: ఛత్తీసగఢ్‌లో మావోయిస్టులు మళ్లీ రెచ్చిపోయారు. బీజాపూర్ జిల్లా పామేడు పోలీసస్టేషన్ పరిధిలోని జీడిపల్లి రెండో పోలీస్ క్యాంప్‌పై శనివారం అర్ధరాత్రి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. నాలుగు రోజుల వ్యవధిలో రెండోసారి మావోయిస్టులు ఈ క్యాంపుపై దాడి చేయడం గమనార్హం. జీడిపల్లిలో సీఆర్‌పీఎఫ-228కి చెందిన రెండు క్యాంపు లు ఏర్పాటు చేశారు. వీటిలో రెండో క్యాంప్‌పై గత గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు మావోయిస్టులు కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. శనివారం అర్ధరాత్రి అదే క్యాంప్‌పై మావోయిస్టులు మళ్లీ కాల్పులు జరిపారు.

సుమారు5 గంటల పాటు బీజీఎల్స్‌తో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు గాయపడ్డారు. కాగా, ఈ రెండు దాడుల ఘటనల్లో మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ నాయకుడు మాడ్వి హిడ్మా హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. పథకం ప్రకారం పోలీసు బలగాలను అడవుల్లోకి రప్పించేందుకే ఇలా కాల్పులు జరుపుతూ కవ్విస్తున్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు ఛత్తీసగఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దేడు పోలీసస్టేషన్ పరిధిలోని లోడెడ్ గ్రామానికి చెందిన సుక్ర(40) అనే మహిళను ఆదివారం మావోయిస్టులు హత్య చేశారు. తెలంగాణ పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నందుకే ఈ హత్య చేసినట్లు మృతదేహం వద్ద మావోయిస్టులు లేఖ వదిలారు.

నేడు తెలంగాణ బంద్‌కు పిలుపు

ఏటూరు నాగారం మండలం చెల్పాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా తెలంగాణ మావోయిస్టు పార్టీ 9వ తేదీ సోమవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు.



# టి ఫైబర్ ట్రెండ్ సెట్టర్..

లెన్స్‌కార్ట్ పెట్టుబడులు

రాష్ట్రంలోకి మరో భారీ పెట్టుబడి వచ్చింది. మల్టీ నేషనల్ ఐవేర్ కంపెనీ 'లెన్స్‌కార్ట్' హైదరాబాద్‌లో రూ.1500 కోట్లతో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే అతిపెద్ద ఐవేర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను స్థాపించేందుకు ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా మొత్తం 1600 మందికి ఉపాధి దక్కనుంది. వచ్చే నెల నుంచి పనులను ప్రారంభించనున్నట్టు లెన్స్ కార్ట్ కంపెనీ తెలిపింది.

## కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం

బెల్లంపల్లి, డిసెంబర్ 8 : బెల్లంపల్లి నియోజకవర్గంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుకాలం కష్టపడి చేతికి వచ్చిన పంట వర్షం పాలు కావడంతో రైతులంతా గుండెలు బాదుకుంటున్నారు.ఎన్నో అప్పులు తెచ్చి పంట చేతికొచ్చాక ఆనందంగా ఉందామనుకుంటే ఈ అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది. కురిసిన వర్షాలకు వడ్లు తడవడంతో వాటిని ఆరబెట్టుకుంటూ, మరి కొంతమంది రైతులు అందులోని నీటిని పారపోస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# సంధ్య థియేటర్ ఘటనలో ముగ్గురి అరెస్ట్

హైదరాబాద్ : పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప -2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సంధ్య థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు రిమాండ్‌కు పంపించారు.

వారికి జ్యూడిషల్ రిమాండ్ విధించాం: చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్

పుష్ప2 తొక్కిసలాట కేసులో ముగ్గురిని అరెస్ట్ చేశామని చిక్కడపల్లి ఏసీపీ ఎల్ రమేష్ కుమార్ తెలిపారు. సంధ్య థియేటర్ మొత్తం ఏడుమంది యజమానుల్లో సందీప్ ఒకరని చెప్పారు. సీనియర్ మేనేజర్ నాగరాజు, అప్పర్, లోయర్ బాల్కనీ చూసుకునే మేనేజర్ విజయ్ చందర్‌ని కోర్టులో హాజరు పరిచామని అన్నారు. వారిని జ్యూడిషల్ రిమాండ్‌కు తరలించామని అన్నారు. 105, 118(1)%తీ/ష3(5) దీచీ% యాక్ట్ కింద వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి బాగానే ఉందని అన్నారు. ముందుగా ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోవడం వల్లనే ఇలాంటి సంఘటన జరిగిందని చెప్పారు. లీగల్ టీంను సంప్రదించి తదుపరి విచారణ నిమిత్తం హీరో అల్లు అర్జున్‌కు కూడా నోటీసులు ఇస్తామని ఏసీపీ ఎల్ రమేష్ కుమార్ పేర్కొన్నారు.

వెలుగులోకి సంచలన విషయాలు...

కాగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. మధ్య మండల డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ.. నిన్న రాత్రి 9.40 గంటల సమయంలో పుష్ప 2 ప్రీమియర్ షో సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారని.. దీనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారని తెలిపారు. ప్రేక్షకులతోపాటు సినిమాలో నటించిన కీలక నటులు హాజరవుతారన్న సమాచారం తమకు లేదని తెలిపారు. కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు ఆ సమాచారం చెప్పలేదని పేర్కొన్నారు. దీనికోసం థియేటర్ యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్‌ను కంట్రోల్ చేసేందుకు ఎలాంటి ప్రైవేటు భద్రతను ఏర్పాటు చేయలేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్‌లలో కూడా ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని తెలిపారు.

ప్రేక్షకుల మధ్య తోపులాట..

నటీనటులకు కూడా ఎలాంటి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. 9.30గంటలకు తన వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ చేరుకున్నారని.. అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లిన సమయంలో భద్రతా సిబ్బంది ప్రేక్షకులను నెట్టి వేయడం ప్రారంభించారని, అప్పటికే థియేటర్ లోపల బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని పేర్కొన్నారు. ఇదే సమయంలో థియేటర్‌లోని కొంతమందితో అల్లు అర్జున్ కలిసి లోపలకు వెళ్లారని తెలిపారు. దీంతో ప్రేక్షకులకు మధ్య తోపులాట చోటుచేసుకుందని వివరించారు.

రేవతి మృతి..

ఇదే సమయంలో దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి అతని కుమారుడుతో ఆ ప్రాంతంలో ఉందని..అధిక సంఖ్యలో ప్రేక్షకులు ఉండటంతో వారికి ఊపిరాడలేదని..అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది 13 ఏళ్ల శ్రీతేజ్‌కు సీపీఆర్ చేశారని, వెంటనే రేవతి కుమారుడు శ్రీ తేజను దుర్గాబాయి దేశముఖ ఆసుపత్రి తరలించారని తెలిపారు. అయితే, అప్పటికే రేవతి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. శ్రీ తేజను మరో ఆసుపత్రికి తరలించాలని అక్కడ వైద్యులు సూచించారన్నారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. పలు సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు..

మరోవైపు 'పుష్ప-2' సినిమాపై న్యాయవాది రామారావు ఇమ్మినేని జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ) కు ఫిర్యాదు చేశారు. సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని.. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రద్దీని ముందే అంచనా వేసే అవకాశం ఉన్నా పోలీసులు సరైన రీతిలో స్పందించకపోవడంపైనా ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారంటూ ఫిర్యాదులో తెలిపారు. చిక్కడపల్లి పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జ్ చేయడం, ముందస్తు జాగ్రత్తలేమీ తీసుకోకపోవడంతోనే మహిళ మృతి చెందినట్టు పిటిషనర్ ఆరోపించారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్సీ దీనిపై దర్యాప్తు జరపనుంది.



# ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం

-రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
-ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం
-ఫైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం
-టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -08 అక్షరం న్యూస్**

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీలి తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గోన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ప్రజలకు అందించే టి- ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు



అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హెూటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఏ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/డిసెంబర్ 8(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గంగారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆట గంగారం మండల అధ్యక్షులుగా జజ్జరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెనుక ప్రేమ్ సాగర్, ఉపాధ్యక్షులు చంద రమేష్, కోశాధికారి సోలం సంతోష్ కుమార్ కార్యదర్శులుగా గుమ్మడి వెంకటలక్ష్మి, ధనుసరి శాంత ముడిగ రమేష్, ముడిగ సుధాకర్ ఎన్నిక కావడం జరిగింది ఎన్నిక పరిశీలకులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, ఉపాధ్యక్షులు ఈసం సురేందర్రావు, వజ్జ వెంకటేశ్వర్లు మహబూబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ, కోశాధికారి గట్టి శ్రీనివాస్,చీమల సైదులు పాల్గొన్నారు.

## సువర్ణపాక పుల్లయ్య 33 వర్ధంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 8(అక్షరం న్యూస్)**

గిరిజన గిరిజనేతరులకు అండగా నిలిచి నిజంలదాడులకు ఎదురోడ్డి నిరంతరం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆదివాసీ యోధుడు సువర్ణపాక పుల్లయ్య చిరస్మరణీయుడని గంగారం మాజీ మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ (ఎంపీపీ )సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు. గంగారం మండలం లోని మర్రిగూడెం గ్రామంలో ఆదివారం సువర్ణపాక పుల్లయ్య 33వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య స్మారకస్థూపం వద్ద అయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఆదివాసీ బతుకులు బాగుపడాలని స్వయం పాలనా అధికారం ప్రత్యేక రాష్ట్రం కోసం సుదీర్ఘపోరాటాలు చేశారన్నారు. ఏజెన్సీలో నిజాం రజాకారులు ఆదివాసీలపై దాడులుచేస్తూ వారితో వెట్టిచాకిరీ చేయించుకోవడంతో పాటు మహిళలపై కొనసాగించిన అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సువర్ణపాక పుల్లయ్య ఆశయా సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ ఉమ్మడి మండలం మాజీ జడ్పీటీసీ సువర్ణపాక పుల్లక్క, మర్రిగూడెం మాజీ సర్పంచ్ మద్దెల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సువర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, సువర్ణపాక భోజరావు, కుటుంబ సభ్యులు సువర్ణపాక కాంతారావు, జగ్గారావు, దీపక్, కార్తీక్ మర్రిగూడెం దొర పటేల్ పుల్సాం శివ, సువర్ణపాక లక్ష్మీనర్సు, భోజయ్య, సువర్ణపాక నరేందర్, పుల్సాం వికాష్, గొంది వినయ్, యాప సమ్మయ్య, రాగయ్య, రమేష్, రామచందర్, పర్శక రామస్వామి, బుచ్చిరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ తల్లి అమ్మ సోనియమ్మ 78వ జన్మదిన వేడుకలు

### మంత్రి డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 8( అక్షరం న్యూస్)**

నేడు తెలంగాణ తల్లి అమ్మ సోనియమ్మ 78వ జన్మదిన సందర్భంగా ... గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ములుగు (నియోజకవర్గం) జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న గారి సూచనల మేరకు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడును ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ అధ్యక్షులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్,కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు యూత్ విభాగం నాయకులుమహిళ విభాగం కిసాన్ సెల్ విభాగం పార్టీ ఎన్రోలర్స్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ విద్యార్థి విభాగం నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు పత్రికా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## వైరా శ్రీ కోదండరామాలయం లోఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..





**ఖమ్మం/ వైరా డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**

వైరా శ్రీ కోదండరామాలయం లో అయ్యప్ప స్వాముల పీఠం కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్యహించారు ఈ సందర్భంగా వైరా పట్టణంలో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామాలయంలో నిర్వహించిన 18 మెట్ల పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి పాటలతో రామాలయం భక్తి పరవశంతో మారుమోగింది. ఈ సందర్భంగా గురు స్వామి బాసటి రామారావు మాట్లాడుతూ మాల ధరించిన అయ్యప్ప స్వాములు కటోర దీక్షతో పూజలు చేయటం వలన మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు. ప్రతి అయ్యప్ప భక్తుడు భక్తి పరవశంతో స్వామివారిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బాసాటి రామారావు, శ్రీరామనేని శ్రీనివాసరావు,మాల దరిచిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినాష్ కు ముఖ్యమంత్రి ఆశీర్వాదం

### సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 08 అక్షరం న్యూస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ ను ఆశీర్వదించారు ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడుగా బొంకూరి అవినాష్ భారీ మెజారిటీతో గెలుపొందగా ఆదివారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినాష్ ను ప్రత్యేకంగా అభినందించి వెన్ను తట్టారు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవినాష్ కృతజ్ఞతలు తెలిపారు

## 1 కోటి 31 లక్ష 97 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

-అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదు
- ప్రజా పాలనలో పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు మోక్షం
- శరవేగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.
- పట్టణ ప్రజలందరికీ మంచినీటి సమస్య లేకుండా చేస్తాం
- గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవతో పెద్దపల్లి మున్సిపాలిటీ కి అదనంగా 15 కోట్లు మంజూరు.
- శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 8 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని 26,27,28 వార్డులల్లో ప్యాకేజి-9 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 1 కోటి 31 లక్షల 97 వేల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ, కల్వర్ట్ ల నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు.

ముందుగా పలు వార్డుల ప్రజలు, నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ. పదివేలు ఆర్థిక సాయం...

### అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లా కృష్ణ

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : 59వ డివిజన్ దానవాయిగూడెం గ్రామానికి చెందిన గుంజ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లా కృష్ణ ఆదివారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దశదిన ఖర్చుల నిమిత్తం రూ. 10వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఆపదలో అండగా ఉంటానని మృతురాలి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



## 10న ఛలో అసెంబ్లీ.... పిడిఎస్యు

**విద్యారంగంపై సరైన పర్యవేక్షణ చేయని ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిని నియమించాలి**
**పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నామాల ఆజాద్**
**ఖమ్మంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరణ**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**

ఏడాది కాలంలో విద్యారంగం బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయటానికి నిరసనగా డిసెంబర్ 10న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ తెలిపారు.స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, కనీసం బాధిత విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనం వడ్డిస్తున్నా పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వాస్తు గృహాల్లో చదివే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ ఆరు నెలలుగా బకాయిలను విడుదల చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన మన ఊరు మనబడి ఎంపికైన పాఠశాల నిర్మాణాలు అసంపూర్ణంగా ఉన్న పేరు ఆదర్శ పాఠశాలలుగా మార్చారు కానీ నిర్మాణాలు పూర్తి చేయకుండా వదిలేశారన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి విద్యారంగ బలోపేతం కోసం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కనీసం విద్యార్థి సంఘాలు కలిసేటువంటి అవకాశం కూడా ఇవ్వనటువంటి పరిస్థితి నెలకొందని అందుకే చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్ నాయకులు పృథ్వి, శ్రీను నరేందర్, ప్రసాద్,స్టాలిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాఅన్నదానం కార్యక్రమం ని ప్రారంభించిన ఎస్సై కొండలరావు..

**ఎస్సై కొండల్ రావు ని ఘనంగా సన్మానించిన తల్లాడ అయ్యప్ప భక్త బృందం..**
**ఇరుముడి కార్యక్రమం కి వేలాది గా తరలి వచ్చిన అయ్యప్ప భక్తులు..**
**కోలాటం తో మహిళ సోదరి మణులు శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములను ఘనంగా మేళతాళాలతో సాగనంపారు..**



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**

తల్లాడ లో గల అయ్యప్ప పీఠం మల్లారం రోడ్ లో గల శ్రీ లక్ష్మీనరసింహ ఫ్రూట్స్ ఛాంబర్ వద్ద 41 రోజులు స్వాములు కటోర నియమాలతో దీక్ష చేసి, ఆదివారం స్వాముల ఇరుముడి కార్యక్రమం కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఈలప్రోలు లాలయ్య గురుస్వామి, పొన్నం శ్రీకాంత్ గురు స్వామి ఆధ్వర్యంలో అర్చకులు మణికంఠ శర్మ చే ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగాయి.. 3000 మంది పైగా ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేశారు. ఈ అన్నధానం కార్యక్రమం ని తల్లాడ ఎస్సై కొండల రావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. శబరిమల యాత్రకు బయలుదేరే స్వాములకు మహిళా సోదరీమణులు కోలాటంతో అయ్యప్పకు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఈలప్రోలు లాలయ్య, పొన్నం శ్రీకాంత్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, మొక్క బసవయ్య, ధూపాటి నరేష్ రాజు, బొడ్డు మల్లయ్య, శ్రీను, ఈలప్రోలు వెంకట్ స్వామి, పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) తదితరులు పాల్గొన్నారు.





# గత 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమైన సంస్థ.... జే.ఐ.హెచ్



**తెలంగాణ లో ....వక్స్ ఆస్తులను కాపాడాలి**
**సమాజం నుండి చెడులను నిర్మూలించడానికి, సన్మార్గాన్ని చూపేందుకు జే.ఐ.హెచ్ కృషి**
**ప్రజలకు మేలు చేసే విధానాల కోసమే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు**
**హైడ్రా కూల్చివేతల్లో...పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాలి**
**మెరుగైన సమాజనిర్మాణంలో జర్నలిస్టులు తమ పాత్ర పోషించాలి జే.ఐ.హెచ్ రాష్ట్ర అధ్యక్షుడు : ఖాలిద్ ముబష్షిర్**




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.08/ అక్షరం న్యూస్:** గత 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్న సంస్థ జామాఅతే ఇస్లామీ హింద్ అని జే.ఐ.హెచ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ అల్ జఫర్ ఉద్ఘాటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా కొత్తగూడెం జమాఅత్-ఎ-ఇస్లామి హింద్ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుతో సమావేశమయ్యారు. ఈసందర్భగా ఖాలిద్ ముబష్షిర్ అల్ జఫర్ మాట్లాడుతూ... సమాజంలో శాంతిని, ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు జే.ఐ.హెచ్ కృషి చేస్తోందని, మానవాళికి సరైన మార్గం చూపించడానికి, బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతుల సామాజిక సమానత్వం కోసం ప్రయత్నిస్తుందన్నారు. మెరుగైన పరిపాలన కోసం, ప్రజలకు మేలు చేసే విధానాల కోసం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, ప్రజలకు అందాల్సిన హక్కుల పట్ల ప్రభుత్వాన్ని జమాఅతె ఇస్లామి హింద్ గుర్తు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంస్థల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం లేదని , దిగజారుతున్న శాంతిభద్రతల పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిరుద్యోగం వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో వరదలు వల్ల బారీ ప్రాణ ఆస్తి నష్టం జరిగిందని, వరదల సమయంలో జమాఅతె ఇస్లామి హింద్ నాయకత్వం, ఖమ్మం కార్యకర్తలు సకాలంలో స్పందించి, వరద బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిందన్నారు. జమాఅతే ఇస్లామీ హింద్ నిరుపేదలు, అవసరార్థులకు సహాయం చేస్తూ బాధితులకు ఉపశమనం అందించడం, వితంతువులకు ఆర్థిక సహాయ, అనాథలు, నిరాశ్రయులైన పిల్లల చదువులకు సహాయ పడడం వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యకలాపాలను నిర్వహిస్తుందనీ, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో క్లినికులు, మల్టి -స్పెషాలిటి ఆసుపత్రులను నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా చికిత్స అందిం చడం లాంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. హైదరాబాదులో జలాశయాలు , చెరువులు, నాళాల పరిసరాలలో చట్టవిరుద్ధంగా కట్టిన నిర్మాణాలు, భవనాల కూల్చివేత కార్యక్రమాలను హైడ్రా చేపట్టిందనీ, కూల్చివేతలకు గురయిన ప్రాంతాల్లో నిరూ పేదలు నివాసాలను కోల్పోయారని, వారిలో వ్యతిరేకత, ఆగ్రహావేశాలు, ఆందోళనలు పెరిగిపోయాయని, చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత, అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయనీ, అదే సమయంలో పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాలని జమాఅతె ఇస్లామి హింద్ విజ్ఞప్తి చేసిందన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితి దిగజారడం ఆందోళన కలిగిస్తోంది. మెదక్ ఉద్రిక్తతల తరువాత, విద్వేష శక్తులు ఆసిఫాబాద్ జిల్లా జైనూర్లో మస్జిదులపై దాడులకు పాల్పడ్డాయనీ , ముస్లింల వ్యాపారాలు, ఆస్తులను ధ్వంసం చేశారనీ, ఈ విద్వేష శక్తులు సికింద్రాబాద్, జహీరాబాద్లో కూడా సమస్యలను సృష్టిస్తున్నాయనీ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలను ప్రభుత్వాన్ని కోరారు. మెరుగైన సమాజ నిర్మాణంలో జర్నలిస్టులు తమ పూర్తి పాత్ర పోషించాలని, సామరస్యాన్ని భంగపరిచే ఫేక్ వార్తలు, వదంతులు వ్యాప్తి చెందకుండా చూడాలని, జర్న లిస్టులు ప్రజా సమస్యలను హైలెట్ చేయడం ద్వారా.. ప్రజా సంక్షేమం కోసం పని చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో చదువుకునే విద్యార్థుల కోసం స్కాలర్షిప్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్, రాష్ట్ర మీడియా కార్యదర్శి వసివుల్లా, జిల్లా అధ్యక్షులు ఉమర్ ఫారూక్ యజ్దానీ, పట్టణ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్, రుద్రంపూర్ శాఖ అధ్యక్షులు అబ్దుల్ బాషిత్ జే.ఐ.హెచ్ సభ్యులు ఇంతియాజ్, అబ్దుల్ సమద్,ఫరీద్, హుస్సేన్, సిబ్గతుల్లా షరీఫ్ ,షరీఫ్, జే. ఐ.హెచ్ మహిళా సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

**రైతుల సమన్వయంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి.**
**ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ. భారాస నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 8.**
పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దన్నసరి సీతక్క, ప్రభుత్వ విప్ వైద్యులు రామచంద్రనాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్ లో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా ఇస్లావత్ సుధాకర్ నాయక్, వైస్ చైర్మన్ గా మదన్ గోపాల్ లోయ, పాలకమండలి సభ్యుల చేత మార్కెట్ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ అధ్యక్షతన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు,రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు,మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింద తెలిపారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణపురపు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్, మార్కెట్ చైర్మన్లు, జిల్లా నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్**
జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల్ కుప్పా నగర్ గ్రామంలో మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ ఇది దేవుని స్థలము మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవునితో ప్రార్థించాలని మసీద్ గురువును కోరారు. రహీముద్దీన్ నూతనంగా మస్జిద్ నిర్మించిన సందర్భంగా వారికి అభినందిస్తూ శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు ముస్లిం మత పెద్దలు మాజీ సర్పంచ్ ముల్తాని ఖేజార్ ఖాన్ మొహమ్మద్ ఎక్బాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

**పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం -బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ,మహిళా సాధికారిత,6 గ్యారంటీలు...రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 8.**
రైతు సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదవాడి సొంతింటి కల నెరవేరిందికే ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం పథకం చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లతో కలిసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద, అంచనా రూ. 25.58 కోట్లు, మహిళ సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం, కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకురూ.. 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి రూ.. 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పేద కుటుంబంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ విద్యార్థుల కు కార్పోరేట్ స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే కురివి మండలంలోని కందికొండ గ్రామంలో సుమారు 125 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందని అన్నారు.సర్వ మతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు.రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మాచారి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు మాజీ సర్పంచ్ చంద్రయ్య మృతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 8:**
మండలంలోని కోడూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుబ్బాక చంద్రయ్య (56) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. చంద్రయ్య కోడూరు సర్పంచ్ గా 2006 నుండి 2011 వరకు పని చేశారు. చంద్రయ్యకు భార్య శోభ, కుమారుడు అజిత్. కుమార్తె అనూష ఉన్నారు. చంద్రయ్య మృత దేహానికి జిల్లా గ్రం థాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్ష డు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, తోటకూరి రమేష్. లోనే శ్రావణ్ కుమార్, మాసాన్ పల్లి లింగాజీ, నీలం యువరాజ్, వడ్లకొండ శివప్రసాద్ తో పాటు తో పాటు రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# జన్మదిన సందర్భంగా అన్నదానం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 8, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కాసర్ల మధుసూదన్ రెడ్డి తమ కుమారుడైన కాసర్ల వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా ఆదివారం రోజు శాస్త్రి నగర్ లోని హనుమాన్ దేవాలయం దగ్గర అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసర్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కుమారుడు కాసర్ల వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ప్రార్టించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి సాయిరి మహేందర్ మిట్టపల్లి మురళి వేగోళం శంకర్ లక్ష్మణ్ తోపాటు పలువురు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 8:**
లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సుమారు వంద మంది వృద్దులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దుప్పట్ల దాత మినుముల రమ,లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మర్కాల యాదిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కందుల అనిల్, కర్మికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, శ్రీకాంత్, శంకర్ రెడ్డి, రవి కుమార్, ట్రెసా రెడ్డి, శైలజ, కృష్ణ కుమార్, రహీం పాష, కర్ణాకర్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, నవీన్, సురేందర్ రెడ్డి. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా పింఛన్లు పెరిగేనా

# సందిగ్ధంలో పెన్షన్ దారులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనెరవేర్చేనా



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్8/ అక్షరంన్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు 4000 చేస్తామని గత నవంబర్ నెలలోఎన్నికల సందర్భంగా టిపిసి సి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో6 గ్యా రంటీల పథకాలుఅమలు చేస్తామనివాగ్దానంచేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయంసాధించి ముఖ్యమంత్రి పదవి చేప ట్టిన రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం పెన్షన్ 4000 ఇస్తా రా. లేక 2000 తోనే సరిపెడతార.? లేక రైతుబంధులాగే పిం ఛన్లు ఇస్తారా అని పెన్షన్ దారులు అయోమయంలోఉన్నారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 4000 పెంచి తమ హా మీని నిలబెట్టుకుంటారా అనేసందిగ్ధంలో పింఛన్దారులు కొట్టు మిట్టాడుతున్నారు తెలంగాణరాష్ట్రంలోవృద్ధులు వింతంతు వులు ఒంటరిమహిళలు వికలాంగులు ఇతరులుఎంతో మందికి ఆసరాగానిలిచే పెన్షన్ కొరకు ప్రజలు ఎంతోఆశగా ఎదురుచూస్తున్నారు పింఛన్ వస్తే మందుగోలీలకు ఆసుపత్రి ఖ ర్చుల నిమిత్తం గతబిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం క ల్పించింది దానితో ఎంతో కొంత రూపాయలు చేతికి వచ్చేవి 200 రూపాయల పింఛన్ నుండి 2000 రూపాయలవరకు పెంచి టిఆర్ఎస్ ప్రభుత్వంఅందించింది గత ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ గద్దెనెక్కి 2000 రూపాయల పింఛను 4000 వరకు అందజేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఆనాటి పథకం ను చేయూతగా మార్చి గల్లి గల్లిలో ఊరువాడపల్లె పట్నం అ ని తేడాలేకుండా ప్రచారం చేశారు ఆ ప్రచారాన్ని ప్రజలు న మ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు కాంగ్రెస్ పార్టీ అధినేత రే వంత్ రెడ్డి మరిచేయూత పథకంద్వారా 4000 రూపాయల పింఛన్ అందజేస్తారాలేదా వేచి చూడాలి మరి ..

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 08:** ఆనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి బాల్య స్నేహితులు అండగా నిలిచి ఆర్థికసాయం అందించిన సంఘటన మండలంలోని కోమల్ల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కోమల్ల గ్రామానికి చెందిన ఎలిమినేటి రవిందర్(45) ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. కోమల్ల హైస్కూల్లో 1994-95 పదవ తరగతి బ్యాచ్కు చెందిన బాల్య స్నేహితులు రవిందర్ కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. కార్యక్రమంలో మంకెన అన్నపు రెడ్డి, భద్రయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొడవలు వద్దు రాజి ముద్దు



**ఎల్లారెడ్డిలో మెగాలోక్ అదాలత్ -పట్టణ ఎస్సై: బుజ్జ మహేష్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్8/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరి ధిలోని వివిధ గ్రామాల ప్రజలవివాదాలు కో ర్టులలోఉంటే రాజీమార్గం ద్వారా మెగా లో క్ అదాలత్ లోఇరువురిరాజీతో పరిష్కరిం చుకోవచ్చు.ఈ నెల 9తేదీ నుండి14 వరకు ఎల్లారెడ్డి కోర్టులో మెగాలోక్ అదాలత్ఉంది కాబట్టి మీపై కానీ మీకు తెలిసిన వాళ్లపై గా ని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమై జ్ (రాజీ )చేసుకొని కోర్టుకి హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా కొట్టివేయబడుతుందని పట్టణ ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారుఏమై నా సందేహాలుంటే ఫోన్ నంబర్ కోర్ట్ పీసీ నరేందర్ 87125 26429ను సంప్రదించా లని తెలిపారు

## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

**కొత్త పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం**

**సిపిఐ అధ్వర్యంలో ఘనంగా కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /డిసెంబర్.08/ అక్షరం న్యూస్ :**
నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. రైతు సంఘం(ఏ.కె.ఎస్) మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండురంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసే నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు ఏనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ, రైతు సంఘం విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపిఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, కాసీం, ఎస్.కె.లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇంటర్నెట్ సేవలను టీ - ఫైబర్ ద్వారా అందిస్తాం....

**ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం ...**

**ఫైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం...రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు .**



**పెద్దపల్లి జిల్లా /ముత్తారం / మంథని / అక్షరం న్యూస్: -** రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు అందించే టి-ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ, కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్స్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు.మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హెూటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్ళ మత్తులో ....

**మైనింగ్, ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అదికారులు**

**అక్రమ ఇసుక, కంకర, గ్రావెల్ తవ్వకాల్లో చేతులు మారుతున్న లక్షల రూపాయలు..**

**ఇసుక, కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.08/ అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర, మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో, దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. మాముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్, ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిదంగా కొంతమంది రాజకీయ నాయకులు నియోజకవర్గంలో ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక, కంకర, గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై, పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై, మామూళ్లు వసూలు చేస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి, ఇసుక ర్యాంప్ లు తెలరవాలని, అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని, మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. లేనియెడల బీఎస్పీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 డిసెంబర్/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్,ఫారెస్ట్,రెవెన్యూ శాఖల అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అదేవిదంగా కొంతమంది రాజకీయ నాయకులు నియోజకవర్గంలో ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక,కంకర,గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై,మమ్ముళ్లు వసూలు చేస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల బీఎస్పీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## కుమార్ గౌడ్ సన్మానించిన ఒలంపిక్ సెక్రెటరీ జగదీష్ యాదవ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 08:**
సోనియా గాంధీ చాలెంజ్ ట్రోఫీ71%ర్% తెలంగాణ స్టేట్ లెవెల్ ఉమెన్స్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ కబడ్డీ చాంపియన్షిప్ లో భాగంగా జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వై, కుమార్ ను తెలంగాణ స్టేట్ ఒలంపిక్ సెక్రెటరీ, ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జగదీష్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా సన్మానించి బొకే అందజేశారు, ఈ సందర్భంగా జగదీష్ యాదవ్ మాట్లాడుతూ కుమార్ గౌడ్ జనగామ జిల్లాలో కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన అన్నారు

## ఎస్సీ కమ్యూనిటీ హాలును గ్రంథాలయమును ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి పొంగులేటి కి వినతి పత్రం అందజేసిన..ఊటుకూరి రంజిత్



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ కలిసి పెద్దగోపతి గ్రామపంచాయతీలో 2004లో కట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాలును నిర్మించారు. అప్పటిలో ఉన్న గవర్నమెంట్ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాలు పూర్తిచేసి కనీసం కమ్యూనిటీ హాలును ప్రారంభం వచ్చును చేయకుండా గ్రామ ప్రజలకు అప్పజెప్పకుండా వదిలేశరని , మంత్రి కి వివరించారు. పెద్దగోపతి గ్రామంలో ఉన్న గవర్నమెంట్ కొలువుల కోసం చదువుకోటానికి ఖమ్మం పట్టణానికి గ్రామంలో ఉన్న చదువుకునే యువత వెళుతున్నారు. పెద్దగోపతి గ్రామంలో గ్రంథాలయం కానీ లైబ్రరీ కానీ లేకుండా చేసినారు కావున తిరిగి గ్రామంలో ఉన్న చదువుకునే పిల్లలకు ఉపయోగపడేలా ఎస్సీ కమ్యూనిటీ హాలును గ్రంథాలయంగా కానీ లైబ్రరీ కానీ పనులను చేపించగలరని ఊటుకూరి రంజిత్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న...

**టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్**



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**
ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం నిండిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి కో - ఆర్డినేటర్ గా నియమించబడిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ నిన్న నారాయణఖేడ్ నియోజకవర్గం లో శాసనసభ్యులు సంజీవరెడ్డిగారు మరియు కలెక్టర్ రాహుల్ రాజ్ ల తో కలిసి 20 కోట్ల రూపాయల విధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరియు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటమికి ఏ ఒక్కరి బాధ్యులను చేయదలచుకోలేదు

హైదరాబాద్ అక్షరం న్యూస్:




బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ జస్ప్రీత్ బుమ్రా సైతం మనిషేనని.. ఎప్పుడూ బౌలింగ్ భారాన్ని పూర్తిగా మోయలేడన్నాడు. బుమ్రాకు మద్దతు అందించాల్సిందిగా మిగతా బౌలర్లకు సూచించాడు. ఆస్ట్రేలియాతో రెండో టెస్ట్‌లో భారత్ పది వికెట్ల తేడాతో ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో రోహిత్ మాట్లాడాడు. మ్యాచ్‌లో ఓటమికి ఒకరో ఇద్దరిని బాధ్యులను చేయలేమని.. జట్టు మొత్తం విఫలమైందని చెప్పాడు. బ్యాటర్లు, బౌలర్లు అందరూ ఫెయిల్ అయ్యారని.. అందుకే ఓటమిపాలైందని చెప్పాడు. బ్యాటింగ్ ఫెయిల్యూర్ జట్టు కొంప ముంచిందని.. ఎక్కువ పరుగులు చేయలేదనే విషయం తెలుసునన్నాడు.పెర్త్ టెస్ట్ తరహాలో పరిస్థితి కలిసి వచ్చి పరుగులు సాధిస్తామని అనుకున్నామని.. అలా జరుగలేదని చెప్పాడు. చిన్న విషయానికి టెన్షన్ పడడం లేదని.. భారత కంటే ఆస్ట్రేలియా జట్టు ఆడిందని తెలిపాడు. ఏ ఆటగాడిని ఎలా వాడుకోవాలనేది.. తనకు తెలుసునని.. ఏ ఒక్కరిపై ఆధారపడలేదన్నాడు. జట్టు కూర్పులో వైవిధ్యం ఉండేలా చూసుకున్నామని.. అందరూ బాధ్యత తీసుకొని ఆడితేనే మంచి ఫలితాలు ఉంటాయన్నాడు. బౌలింగ్ పై స్పందిస్తూ.. 'జస్ప్రీత్ బుమ్రా ఒక్కడే బాధ్యత తీసుకోలేడు. రెండు ఎండ్‌ల నుంచి ఒకడే బౌలింగ్ చేస్తాడని ఆశించలేరు. ఇతర బౌలర్లు బాధ్యత తీసుకోవాలి. ఎందుకంటే బుమ్రాకు సైతం వికెట్లు పడని రోజులుంటాయి. యువ బౌలర్ హర్షిత్ రాణా 16 ఓవర్లు వేసి 86 పరుగులు ఇచ్చాడు' అని చెప్పుకొచ్చాడు. అయితే, యువ బౌలర్ రాణాను కెప్టెన్ రోహిత్ వెనుకేసుకువచ్చాడు. ఢిల్లీ బౌలర్ గురించి ప్రశ్నించగా.. ఒక టెస్ట్ ఆధారంగా హర్షిత్ రాణాను అంచనా వేయడం సరికాదు. కారణం లేకుండా అతన్ని డ్రాప్ చేయడం మంచిది కాదని అనుకుంటున్నాను. వారికి (ఆసిస్) మంచి ఆటగాడు (ట్రావిస్ హెడ్) ఉన్నాడు.అతనిపై ఒత్తిడి తెచ్చాడు. రాణా బలమైన అభిరుచి ఉన్న ఆటగాడు. రెండో టెస్ట్‌లో భారత బౌలింగ్ తేలిపోవడంతో మళ్లీ మహ్మద్ షమీని వీలైనంత తర్వగా జట్టులోకి తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే, ఈ బెంగాల్ బౌలర్ మోకాలు మళ్లీ వాచిపోయిందని రోహిత్ తెలిపాడు. 'షమీ కోసం జట్టు తలుపులు తెరిచే ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడుతున్న సమయంలో మోకాలు మళ్లీ వాచిపోయింది. అతనిపై నిఘా వేసి ఉంచాం. షమీపై ఒత్తిడి పెంచొద్దనుకుంటున్నాం' అని రోహిత్ తెలిపాడు. ఇక ట్రావిస్ హెడ్, మహ్మద్ సిరాజ్ వివాదం వివాదంపై ప్రశ్నించగా.. పెద్దగా స్పందించేందుకు ఆసక్తి చూపించలేదు. సిరాజ్ బాగా బౌలింగ్ చేశాడని చెప్పారు. సిరాజ్‌ను సమర్థిస్తూ.. మైదానంలో దూకుడుగా ఉండడానికి.. దుందుడుకుగా ఉండడానికి చాలా తేడా ఉందని చెప్పాడు. కెప్టెన్‌గా ఎవరూ గీత దాటకుండా చూడడం తనపని పని చెప్పాడు. కొన్నిసార్లు మాటల యుద్ధం జరగవచ్చుని.. జట్టు కోసం ఏం చేయాలో సిరాజ్‌కు తెలుసని.. అవసరమైన ప్రతిదాన్ని చేస్తాడని పేర్కొన్నాడు.

# సంధ్య థియేటర్ ఘటనలో కీలక నిందితుల అరెస్ట్



హైదరాబాద్ అక్షరం న్యూస్:

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప -2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సంధ్య థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు రిమాండ్‌కు పంపించారు.

వెలుగులోకి సంచలన విషయాలు...కాగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. మధ్య మండల డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ.. నిన్న రాత్రి 9.40 గంటల సమయంలో పుష్ప 2 ప్రీమియర్ షో సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారని.. దీనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారని తెలిపారు. ప్రేక్షకులతోపాటు సినిమాలో నటించిన కీలక నటులు హాజరవుతారన్న సమాచారం తమకు లేదని తెలిపారు. కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు ఆ సమాచారం చెప్పలేదని పేర్కొన్నారు. దీనికోసం థియేటర్ యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్‌ను కంట్రోల్ చేసేందుకు ఎలాంటి ప్రైవేటు భద్రతను ఏర్పాటు చేయలేదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్‌లలో కూడా ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని తెలిపారు.

ప్రేక్షకుల మధ్య తోపులాట..నటీనటులకు కూడా ఎలాంటి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. 9.30గంటలకు తన వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ చేరుకున్నారని.. అల్లు అర్జున్ థియేటర్ లోపలికి వెళ్లిన సమయంలో భద్రతా సిబ్బంది ప్రేక్షకులను నెట్టి వేయడం ప్రారంభించారని, అప్పటికే థియేటర్ లోపల బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని పేర్కొన్నారు. ఇదే సమయంలో థియేటర్‌లోని కొంతమందితో అల్లు అర్జున్ కలిసి లోపలకు వెళ్లారని తెలిపారు. దీంతో ప్రేక్షకులకు మధ్య తోపులాట చోటుచేసుకుందని వివరించారు.

రేవతి మృతి..ఇదే సమయంలో దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి అతని కుమారుడుతో ఆ ప్రాంతంలో ఉందని..అధిక సంఖ్యలో ప్రేక్షకులు ఉండటంతో వారికి ఊపిరాడలేదని..అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది 13 ఏళ్ల శ్రీతేజ్‌కు సీపీఆర్ చేశారని, వెంటనే రేవతి కుమారుడు శ్రీ తేజను దుర్గాబాయి దేశముఖ ఆసుపత్రి తరలించారని తెలిపారు. అయితే, అప్పటికే రేవతి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. శ్రీ తేజను మరో ఆసుపత్రికి తరలించాలని అక్కడ వైద్యులు సూచించారన్నారు. ఈ ఘటనపై బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. పలు సెక్షన్ల కింద చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు..మరోవైపు 'పుష్ప-2' సినిమాపై న్యాయవాది రామారావు ఇమ్మినేని జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ) కు ఫిర్యాదు చేశారు. సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిందని.. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రద్దీని ముందే అంచనా వేసే అవకాశం ఉన్నా పోలీసులు సరైన రీతిలో స్పందించకపోవడంపైనా ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారంటూ ఫిర్యాదులో తెలిపారు. చిక్కడపల్లి పోలీసులు అత్యుత్సాహంతో లాఠీ చార్జ్ చేయడం, ముందస్తు జాగ్రత్తలేమీ తీసుకోకపోవడంతోనే మహిళ మృతి చెందినట్టు పిటిషనర్ ఆరోపించారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్సీ దీనిపై దర్యాప్తు జరపనుంది.

# రాష్ట్రంలో దుర్భర పరిస్థితులపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్




హైదరాబాద్ అక్షరం న్యూస్:

తెలంగాణలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆదివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయంలో బలంగా వాణిని వినిపించాలని కేసీఆర్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయరంగంలో దుర్భర పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలు నెరవేర్చక, నిలబెట్టుకోకపోయిందన్నారు. అరకొరగా రుణమాఫీ చేసి.. రైతుభరోసా అనేది ఇంత వరకు లేకుండా చేసి.. కొనుగోలు కేంద్రాలు సరిగా నడపలేని పరిస్థితిపై, బోనస్ ఇవ్వకుండానే ఏదో చేసినట్లుగా నటిస్తూ.. ఇవాళ రైతులను దగా చేసి విజయోత్సవాల పేరిట మరొకసారి వారిని అవమానం పాలు చేస్తున్న వైనంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులందరికీ బీఆర్ఎస్ తరఫున మేం చెప్పేది ఒక్కటేనని.. మీ గొంతుగా శాసనసభలో, మండలిలో ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బోనస్‌తో పాటు రైతు కూలీలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని మీకు హామీ ఇస్తున్నామన్నారు.గురుకులాల ఎదుకు నీరుగారిపోతున్నయ్..రాష్ట్రంలోని గురుకులాల్లో ఈ రోజు అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కావొచ్చు. ఆ పిల్లలందరినీ ప్రభుత్వమే తల్లీ తండ్రి అయి వారి ఆలనపాలన చూసుకుంటుందని ఆ తల్లిదండ్రులు భావిస్తారు. ఈ రోజు హాస్టల్స్‌లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను గురుకుల బాట ద్వారా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వెలుగులోకి తీసుకువచ్చింది. ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వంలోని కమిటీ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు అధ్యయన రిపోర్టును సమర్పించింది.గతంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి, సంక్షేమశాఖ మంత్రిగా పని చేసిన జగదీశ్‌రెడ్డి వారంతా తమ ఆలోచనలు, ఆ నాటి పరిస్థితులు.. ఆ రోజుల్లో ఎంత బాగా నడిచింది.. ఈ రోజు గురుకులాలు ఎందుకు నీరుగారిపోతున్నయో వివరించారని కేటీఆర్ తెలిపారు. గురుకులాలు ఆనాడు ఎంత చక్కగా నడిచాయో.. ఏ రకంగా విస్తరించాయో అవన్నీ ప్రజల కండ్ల ముందే ఉన్నయ్. వాటిని సంస్కారవంతంగా నడిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసీఆర్ సూచించారన్నారు. తప్పకుండా అక్కడ నెలకొన్న పరిస్థితులను కళ్లకుకట్టినట్లు.. అవసరమైతే ఫొటోలు, ఆధారాలు, వివరాలతో సహా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కేసీఆర్ ఆదేశించారని.. తప్పకుండా మరో కార్యక్రమంగా తీసుకుంటామన్నారు.నిర్బంధకాండపై ప్రశ్నిస్తాం.రాష్ట్రంలో దౌర్జన్యకాండ జరుగుతుందని.. అది కొడంగల్ నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్, ఇతర ప్రాంతాల్లో కావొచ్చని.. ఏ రకంగా ప్రభుత్వం దౌర్జన్యంగా ఈ రోజు దళితులు, గిరిజనులపై దాడి చేస్తూ వారిని హింసిస్తుందని.. కేసులు పెట్టి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నదో తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఒకవైపు హైదరాబాద్ ఫార్మా సిటీ పేరిట 14వేల ఎకరాలు సేకరించి మీ చేతులో పెట్టిన తర్వాత.. హైకోర్టులోనేమో ఫార్మాసిటీ ఉంటదని చెప్పి.. మళ్లీ 20 ఫార్మా విలేజ్‌లకు తెరలేపుతున్నారని ప్రశ్న తప్పకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. తప్పకుండా దళిత, గిరిజన, బలహీన వర్గాల రైతులు, సన్న, చిన్నకారు రైతులందరికి అండగా నిలబడి గట్టిగా మాట్లాడుతామన్నారు.మా నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డితో సహా 40 మంది రైతులు జైళ్లలో ఉన్నారని.. వారిని తక్షణమే విడుదల చేయాలని..భేషరతుగా క్షమాపణలు చెప్పి ఆ కేసులు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. మా నాయకులు, శాసనసభలు, మండలి సభ్యులపై ఎక్కడికక్కడ వారి హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. మా నాయకురాలు కోవ లక్ష్మి సొంత నియోజకవర్గంలో ఓ అమ్మాయి గురుకుల పాఠశాలలో చనిపోతే పరామర్శకు బయలుదేరితో వారిని హౌస్ అరెస్ట్ చేశారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని మూడు నాలుగు సార్లు హౌస్ అరెస్ట్ చేశారని.. దళితుల కోసం దళితబంధుపై మాట్లాడిన పాపానికి హౌస్ అరెస్ట్ చేశారన్నారు. ఇలా ఎక్కడికక్కడ రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధ కాండ జరుగుతుందని.. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనపై నిలదీస్తామని స్పష్టం చేశారు.

# ధరణిపై దూకుడు పెంచిన ప్రభుత్వం

హైదరాబాద్ అక్షరం న్యూస్:




ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గోస అనుభవించామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిందని ధ్వజమెత్తారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచన స్వీకరిస్తామని తెలిపారు. తిరస్కరించిన ప్రతి ఫిర్యాదు ఎందుకు చేశారో కారణం ఉంటుందన్నారు. ధరణిలో కొన్ని మార్పులు చేశామని చెప్పారు. ధరణి నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చామని అన్నారు. లోపాలు సరిచేసి ఆర్‌వోఆర్ చట్టం 2024 తెస్తున్నామని చెప్పారు. కొత్త చట్టాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన ఇళ్లు గ్రామాల్లో కనపడటం లేదన్నారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గనికి 3500 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో ఎక్కువ ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు.పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయని పనులను ఒక సంవత్సరం కాలంలోనే రేవంత్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని అన్నారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి యూట్యూబ్ చానల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఇప్పటికీ కొన్ని అమలు చేశామని.. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## అంబులెన్స్‌కు డబ్బులు చెల్లించలేక.. వాహనంపై కట్టేసి యువకుడి మృతదేహం తరలింపు



డెహ్రాడూన్: అంబులెన్స్‌కు డబ్బులు చెల్లించలేక ఒక కుటుంబం ఇబ్బందిపడింది. దీంతో మరణించిన యువకుడి మృతదేహాన్ని వాహనం టాప్‌పై కట్టేసి గ్రామానికి తరలించారు. హృదయ విదారకమైన ఈ సంఘటనపై దర్యాప్తునకు సీఎం ఆదేశించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హల్దుచౌడ్‌లోని ఫ్యాక్టరీలో పని చేస్తున్న 20 ఏళ్ల అభిషేక్ శనివారం విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైలు పట్టాల వద్ద అతడి మృతదేహన్ని గుర్తించిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం తర్వాత అభిషేక్ మృతదేహాన్ని సోదరికి అప్పగించారు.కాగా, పిథోర్‌గఢ్‌లోని మారుమూల గ్రామానికి ఆ యువకుడి మృతదేహాన్ని తరలించేందుకుఅంబులెన్స్ డ్రైవర్లు పది వేలకుపైగా డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇచ్చుకోలేనని ఆ మహిళ ప్రాధేయపడినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఒక వాహనం టాప్‌పై యువకుడి మృతదేహాన్ని కట్టేసి గ్రామానికి తరలించారు.మరోవైపు ఈ విషయం తెలిసి ఉత్తరాఖండ్‌లో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించింది. దీంతో సీఎం పుష్కర్ సింగ్ ధామి ఈ సంఘటనపై స్పందించారు. సమగ్ర విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని ఆరోగ్యశాఖ కార్యదర్శిని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మంచు మనోజ్‌కు గాయాలు..



సినీ నటుడు, మంచు మోహన్ బాబు చిన్న కొడుకు మనోజ్ ఆస్పత్రిలో చేరారు. మోహన్ బాబుతో జరిగిన ఘర్షణలో గాయాలవడంతో అతను ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ఆస్తి విషయంలో మోహన్ బాబు, మనోజ్ మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంగా మోహన్ బాబు అనుచరులు వినయ్ తనపై దాడి చేసినట్లు మనోజ్ ఆరోపించారు. వినయ్‌తో పాటు.. మరికొందరు కూడా తనను కొట్టారని మనోజ్ ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. ఈ ఘర్షణలో మనోజ్ కాలికి బలమైన గాయాలయ్యాయట. దీంతో మనోజ్‌ను ఆయన కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. బంజారాహిల్స్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌లో మనోజ్‌ను చేర్పించారు. ఆయన భార్య భూమా మౌనిక మరికొంత మందితో ఆస్పత్రికి వచ్చిన ఆయన.. అడ్మిట్ అయ్యారు. కాళ్లకు బలమైన గాయం కావడంతో.. వైద్యులు మనోజ్‌కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

# జీ షేర్లు ధమాల్.. ?2,000 కోట్ల అవకతవకల ఆరోపణలు!




ముంబయి: జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్‌లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడటంతో నిన్న జీ షేరు 8.03 శాతం పుంజుకున్న విషయం తెలిసిందే. అయితే, కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2,000 కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఇటీవల గుర్తించినట్లు బుధవారం బ్లూమ్‌బర్గ్ ఓ కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో షేరు విలువ 14 శాతం నష్టపోయి రూ.165.65 వద్ద ముగిసింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2,000 కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబీ గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే, కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబీ వివరణ కోరినట్లు తెలుస్తోంది.

దీనిపై ఇప్పటి వరకు జీ, సెబీ అధికారికంగా స్పందించలేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఇంతకుముందు సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా) రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, దీన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను మంగళవారం జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర, గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబీ గతకొంతకాలంగా దర్యాప్తు జరుపుతోంది.

# మన ఆర్థిక భవిష్యత్తు భేష్

దిల్లీ: మన ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు మెరుగ్గా కనిపిస్తోందని.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 7% నమోదు చేయొచ్చని ఆర్థిక శాఖ తాజా నివేదికలో పేర్కొంది. అయితే అంతర్జాతీయ అనిశ్చితులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.3% వృద్ధి రేటు నమోదవుతుందన్న అంచనాలున్నాయి. అదే జరిగితే వరుసగా మూడేళ్లు 7% పైన వృద్ధి నమోదైనట్లు అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో అంచనాల కంటే మెరుగ్గా వృద్ధి నమోదైందని..చాలా అంతర్జాతీయ ఏజెన్సీలు కూడా మనదేశ వృద్ధి అంచనాలను సవరించాయని ఆర్థిక శాఖ తన నెలవారీ ఆర్థిక సమీక్షలో పేర్కొంది. ప్రస్తుత భౌగోళిక-రాజకీయ అనిశ్చితుల్లోనూ భారత్ తన స్థిర వృద్ధిని కొనసాగించగలదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నట్లు తెలిపింది. మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన చర్యలు భారత వృద్ధి ప్రయాణానికి మరింత మద్దతు పలకగలవని అంచనా వేసింది. 'రబీ దిగుబడి రాణిస్తుంది. తయారీ లాభదాయకత కొనసాగగలదు. సేవల రంగం ఎలాగూ బలంగానే ఉంది. ఇవన్నీ 2024-25 వృద్ధికి ఊతమిస్తాయ'ని తెలిపింది. అయినప్పటికీ అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో ఊగిసలాటలు, ప్రపంచ అనిశ్చిత పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని హెచ్చరించింది.



# చాట్‌జీపీటీ తరహాలో భారత్‌లో 'హనుమాన్' ఏఐ మోడల్!



కృత్రిమ మేధ రంగంలో కీలక పాత్ర పోషించాలనే భారత కలలు సాకారమయ్యే దిశగా ముందడుగు పడింది. ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, పలు ఐఐటీల సమన్వయంతో ఏర్పాటైన భారత్‌జీపీటీ వచ్చే నెల చాట్‌జీపీటీ తరహా సేవలను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్'ను మంగళవారం ముంబయిలో జరిగిన టెక్నాలజీ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించింది. దీని పనితీరును తెలియజేసే వీడియోను భారత్‌జీపీటీ ప్రేక్షకుల ముందు ఉంచింది. వీరు రూపొందించిన ఏఐ బాట్‌తో ఓ వ్యక్తి తమిళంలో మాట్లాడి సమాధానం రాబట్టారు. ఓ బ్యాంకర్ హిందీలో చాట్ చేశారు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కంప్యూటర్ కోడ్‌ను రాసేందుకు ఉపయోగించారు. ఈ మోడల్‌కు 'హనుమాన్'గా నామకరణం చేసినట్లు సమాచారం. మొత్తం 11 స్థానిక భాషల్లో ఇది పనిచేస్తుందని తెలుస్తోంది. ఆరోగ్య సంరక్షణ, గవర్నెన్స్, ఆర్థిక సేవలు, విద్యా రంగాల్లో ఇది సేవలు అందించనుంది. ఐఐటీలతో పాటు రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారత ప్రభుత్వ సహకారంతో దీన్ని రూపొందించారు. హనుమాన్ 'స్పీచ్-టు-టెక్స్ట్' వంటి సేవలను అందిస్తుందని ఐఐటీ బాంబే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి గణేశ్ రామకృష్ణన్ వెల్లడించారు. దీన్ని ఆధారం చేసుకొని ప్రత్యేక అవసరాలకు కావాల్సిన మోడళ్లను రిలయన్స్ జియో అభివృద్ధి చేస్తుందని చెప్పారు. ఇప్పటికే తమ సబ్‌స్క్రైబర్లకు ఏఐ సేవలను అందించేందుకు 'జియో బ్రెయిన్' పేరిట రిలయన్స్ ఓ మోడల్‌ను తయారు చేస్తోంది. మరోవైపు భారత యూజర్ల అవసరాలకు అనుగుణంగా సర్వం, కృత్రిమ్ వంటి అంకుర సంస్థలు సైతం ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పక్క తడిపే అలవాటును మాన్పించడం ఎలా?

మా అమ్మాయి వయసు 8 సంవత్సరాలు. ఆరోగ్య సమస్యలు ఏమీ లేవు. చాలా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ తనకు రాత్రి పూట పక్క తడిపే అలవాటు ఉంది. వయసు పెరుగుతోన్నా తనకు ఈ అలవాటు పోవడం లేదు. నిద్రపోయే ముందు నీళ్లు తాగకుండా ఉండడం, బెడ్ మీదకు వెళ్లే ముందు మూత్ర విసర్జన చేయించడం చేసినా పక్క తడపడం మానడం లేదు. దయచేసి మా అమ్మాయి ఈ సమస్య నుంచి బయటపడేందుకు సలహా ఇవ్వగలరు. - ఓ సోదరి.

జ. మీరు చెప్పే ఈ సమస్యను మెడికల్ టెర్మినాలజీలో అంటారు. దీనినే పక్క తడపడం అంటుంటాం. ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి పుట్టినప్పటి నుంచి కంట్రోల్ లేకపోవడం వల్ల చాలామంది పిల్లలు పక్క తడుపుతుంటారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. ఇక రెండో దశలో కొంతకాలం పాటు పక్క తడిపే అలవాటు పోయి తిరిగి ఒకటి, రెండు సంవత్సరాల తర్వాత వస్తుంటుంది. నరాలు, వెన్నెముక, మూత్రాశయంలో సమస్య ఉండడం వల్ల కూడా ఇలా జరుగుతుంటుంది. అలాంటప్పుడు సమస్యను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. మీ పాపకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవంటున్నారు. కాబట్టి, అది మొదటి దశ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒకరకమైన బద్ధకం వల్ల వస్తుంటుంది. ఈ అలవాటును మాన్పించడానికి మీరు కొన్ని చిట్కాలు పాటిస్తున్నారని చెప్పారు. వీటినే బ్లాడర్ అలార్మింగ్ ఎక్సర్‌సైజెస్ అంటుంటారు. అయితే వీటిని క్రమం తప్పకుండా 60 రోజుల పాటు చేయించాలి. ఇందుకోసం మూడు రకాల చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.



## ఆరోగ్యప్రాప్తిరస్తు... అంటున్న ఏఐ




మిగతా కంప్యూటర్ సాంకేతికత అంతా ఒక ఎత్తయితే... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఒకెత్తు! ఈ అద్భుత సాంకేతికతని వాడుకోవడంలో సహజంగానే ఐటీ, ఉత్పత్తి రంగం వంటివి ముందున్నాయికానీ- ఈ ఏడాది ఆరోగ్యరంగం అందులో ఎన్నెన్నో కొత్తపుంతలు తొక్కింది. ప్రభుత్వాలూ, పెద్ద ఆసుపత్రులతోపాటూ స్టార్టప్‌లూ ఈ విషయంలో 2023లో అద్భుతమైన ముందడుగు సాధించాయి. ఎలాగంటే...మీరు కంటిపరీక్ష కోసం ఆసుపత్రికి వెళ్ళారనుకుందాం. పరీక్షకి ముందు చుక్కల మందొకటి వేసి పావుగంటో అరగంటో కళ్ళు మూసుకుని కూర్చోమంటారు. కానీ ఈ మధ్య కొన్ని ఆసుపత్రుల్లో ఈ చుక్కల మందువగైరాలేవీ లేకుండానే పరీక్ష చేయగలుగు తున్నారు. మెషిన్‌తో ఫొటోతీసి కంప్యూటర్‌కి ఇస్తే... అదే పరీక్ష చేసి చెబుతోంది! అలా- వైద్యసిబ్బందికీ ఇటు రోగులకూ శ్రమ తగ్గించడంతోపాటు ఎంతో విలువైన సమయాన్ని ఆదాచేస్తోంది. 'ఏఐ'తోనే ఇది సాధ్యమైందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కానీ... దాని శక్తికి ఇది చాలా చిన్నపని, చిటికెలో చేసేపని. నేత్రవైద్యులు దాన్ని అంతకన్నా క్లిష్టమైన పరీక్షలకి వాడటం మొదలుపెట్టారు ఈ ఏడాది. మధుమేహంతో వచ్చే అంధత్వాన్ని (డయాబెటిస్ రెటినోపతి- డీఆర్) ఇదివరకటికంటే వేగంగా అత్యంత కచ్చితంగా పసిగడుతోంది ఏఐ. మామూలుగా చూపుపోయేదాకా ఈ సమస్య బయటపడ దంటారు కానీ- ఏఐతో కొన్నేళ్ళముందే దీన్ని పసిగట్టడం ఈ ఏడాదిసాధ్యం చేశారు వైద్యులు. అంతేకాదు, క్వాంటిటేటివ్ అనాలిసిస్ ఆఫ్ రెటినల్ వెసెల్ టోపాలజీ అండ్ సైజ్(క్వార్జ్) అన్న సాంకేతికత ఈ ఏడాది అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా రక్తపరీక్షా, బీపీ చెక్ చేయకుండానే- కేవలం కంటినరాల తీరుతెన్నులతోనే- రాబోయే హృద్రోగ సమస్యల్ని పసిగట్టొచ్చు! ఈ అద్భుత సాంకేతికతని సామాన్యులకీ చేరువచేయాలనుకుంది 'నీతి ఆయోగ్' సంస్థ. ఇందుకోసం- 'ఫోరస్ హెల్త్‌కేర్' అన్న స్టార్టప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. సాధారణంగా న్యుమోనియాలో వ్యాధిని నిర్ధారించి మందుల వాడకం మొదలుపెట్టాక- వాటితో సమస్య ఎంతమేరకు తగ్గుతోందన్నది పరీక్షిస్తుండాలి. బాధితుల ఛాతీ ఎక్స్‌రేని చూస్తే సాధారణంగా 50 దాకా చిన్న గాయాలు లేదా బుడిపెల(లీజన్స్)వంటివి కనిపిస్తాయట! వాటి సంఖ్య తగ్గిందోలేదో అన్నది నిర్ధరించడం ఇప్పటిదాకా చాలా కష్టతరమైన, ఎక్కువ సమయం తీసుకునే పని! కానీ ఇప్పుడు - ఆ ఎక్స్‌రేని కంప్యూటర్‌లో పెడితే చాలు... క్షణాల్లో రంగురంగుల గీతలతో వ్యాధి తీవ్రతని చెప్పేసే టెక్నాలజీ వచ్చేసింది. ఒక్క న్యుమోనియానే కాదు క్షయవ్యాధిలోనూ ఇది ఎంతో ఉపయోగపడుతోంది. ఈ సాంకేతికతను కూడా పల్లె సీమల్లోని ఆసుపత్రులకీ చేరువచేయడానికి 'వాద్వానీ.ఏఐ' సంస్థ సహకారాన్ని తీసుకుంటోంది నీతి ఆయోగ్ సంస్థ. టాటావాళ్ళకి కోల్‌కతాలోనూ, ముంబయిలోనూ అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రులున్న విషయం తెలిసిందే కదా! కొన్ని దశాబ్దాలపాటు ఆ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న రోగుల వివరాలు- వారి ఎక్స్‌రేలూ స్కాన్‌లన్నీ వైద్యుల దగ్గర ఉన్నాయట! వాటన్నింటినీ డిజిటలైజ్ చేసి- విశ్లేషించేలా కాంప్రహెన్సివ్ ఆర్కైవ్ ఆఫ్ ఇమేజస్(చావి) అన్న ఏఐ సమాచార ఖజానాని రూపొందించింది టాటా సంస్థ. ఐఐటీ- కాన్పూర్‌తో కలిసి ఈ అరుదైన ఘనతని సాధించగలిగింది. ఒకప్పుడు ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో ఊపిరితిత్తుల క్యాన్సర్‌ని నిర్ధరించి అసలు చికిత్స మొదలుపెట్టడానికి నాలుగైదువారాలు పట్టేదట. ఇప్పుడు ఏఐ సాయంతో నాలుగైదు రోజుల్లోనే ఆ పని చేసేస్తోంది. అంతేకాదు, చికిత్సా విధానాన్నీ, భవిష్యత్తులో ఎంతకాలం తర్వాత వ్యాధి మళ్ళీ తిరగబెట్టే అవకాశముందో కూడా ఇప్పుడు ఏఐతోనే చెప్పగలుగుతున్నారట! అపోలో ఆసుపత్రుల సంస్థ ఈ ఏడాది ప్రారంభంలోనే మైక్రోసాఫ్ట్ సంస్థతో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ రిస్క్ స్కోర్(ఏఐసీవీడీ) విధానాన్ని ఆవిష్కరించింది. దీనితో రాబోయే పదేళ్ళలో మనకి హృద్రోగ సమస్య వస్తుందా రాదా అని తేల్చేయొచ్చుట మరి! మెటావర్స్ సాంకేతికతతో రోగి తన గుండె ఆరోగ్యాన్ని తానే నేరుగా చూసేలా 'డీప్ ఎక్స్' అని మరో టెక్నాలజీనీ తీసుకొచ్చింది. ఓవైపు చాట్‌జీపీటీ, మరోవైపు డీప్‌ఫేక్... వీటితో 2023లో సరికొత్త ఆందోళనలకి తెరతీసింది ఏఐ. కానీ ముళ్ళ నడుమ విచ్చుకున్న పువ్వులా- ఆరోగ్యరంగంలో ఇలాంటి అపూర్వ సేవలకీ కారణమవ్వడం కొత్త నమ్మకాన్ని ఇస్తోంది! ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగ విలువ ఈ ఏడాది 12 వేల కోట్ల రూపాయలు. ఏడాదికి 37 శాతం వృద్ధితో రెండేళ్ళలో ఆ సంఖ్య పదిరెట్లు (సుమారు లక్షన్నర కోట్లు) పెరుగుతుందని అంచనా!

## ఈ ఫ్యాషన్లదే హవా



కుర్రకారు కోరుకునేదే కొత్తదనం. అందుకే ఆ ముచ్చట తీర్చేస్తూ అటు అమ్మాయిల్నీ ఇటు అబ్బాయిల్నీ ఆకట్టుకోవడానికి ఈ ఏడాది బోలెడన్ని ఫ్యాషన్లు రంగంలోకి దిగాయి. వాటిల్లో కొన్ని...అదిరే అలియా కట్: సెలబ్రిటీల ఫ్యాషన్లను చూసి కొంతమంది 'భలే ఉన్నాయే' అనుకుంటే... మరికొందరు మాత్రం వాటిని ఫాలో అవ్వాలనుకుంటారు. అలా కోరుకునే వారికోసం వచ్చిందే ఈ అలియా కట్ డ్రెస్ కూడా. బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్ వేసుకున్న 'వి నెక్' డ్రెస్సుకు వచ్చిన ఆదరణను చూసి ఫ్యాషన్ డిజైనర్లు- ఆ పేరుతోనే ఒక డ్రెస్సును తెచ్చేశారు. వెరైటీ కుర్తీలే కాదు, ప్యాంటూ చున్నీల సెట్లూ కలిపి రకరకాల డిజైన్లతో వచ్చిన అలియా కట్... ఈ ఏడాది అమ్మాయిల ఫ్యాషన్లలో చేరిపోయిందంతే! పలాజో పైకెళ్లింది: కాళ్లకు పట్టేసినట్టుండే లెగ్గింగులతో విసిగిపోయిన యువత... అప్పుడప్పుడైనా వాటికి కామా పెట్టేసి కొత్త రకం ప్యాంట్లను ప్రయత్నించాలనుకుంటుంది. అలాంటి వారిని మెప్పించడానికే కొంత కాలం కిందట పలాజో ప్యాంట్లు వచ్చాయి. వదులుగా ఉండే ఈ ప్యాంట్లు- సౌకర్యంలో సూపర్ కానీ ఇంకొంచెం ఫ్యాషన్ లుక్కుతో వస్తే అదిరిపోవూ. సరిగ్గా ఆ ఆలోచనతోనే యాంకిల్ లెంత్ పలాజోలుగా మారాయి. కాస్త పాదాలపైకి ఉండే ఈ పలాజోలు అన్ని రకాల కుర్తాలకూ సరిపోయేలా వచ్చాయి. కాటన్, సిల్క్, డెనిమ్... ఇలా ప్రతి క్లాత్‌లోనూ కనిపిస్తూ ఈ ఏడాది తెగ హంగామా చేశాయి! మెరుపుల కుర్తీ: 'చమ్కీల అంగీలేసి ఓ వదినే చాకు లెక్కుండేటోడే ఓ వదినే' అంటూ ఈ ఏడాది బాగా వైరల్ అయిన పాట- ఫ్యాషన్ డిజైనర్లనీ ఆలోచనలో పడేసిందేమో... అబ్బాయిల కోసం అద్దాలూ, చమ్కీలతో మెరుపుల కుర్తీల్ని తీసుకొచ్చారు. ఈ ఏడు వచ్చిన ఈ సంప్రదాయ డ్రెస్సులు- పండుగలూ, వేడుకల్లో ప్రత్యేకంగా కనిపిస్తూ అబ్బాయిలకు ఒక కొత్త లుక్కును కట్టబెట్టేశాయి! స్టైలిష్ కఫ్తాన్: డ్రెస్సు ఫంకీగా ఉంటూనే సౌకర్యంగా ఉండాలనుకునేవారి మనసును దోచుకున్న కఫ్తాన్ ఫ్యాషన్... ఈ ఏడాది అదుర్స్ అనిపించుకుంది. పై నుంచి కింద వరకూ వదులు చేతులతో ఉండే ఈ డ్రెస్సు ఈనాటిదేం కాదు. వివిధ ప్రాంతాల్లో వందల ఏళ్ల నుంచీ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు రాజవంశీయుల డ్రెస్సుగా ఉండే కఫ్తాన్ తర్వాత్తర్వాత సాధారణ ఫ్యాషన్‌గా మారిపోయింది. డ్రెస్సు మీద కోట్‌లా కాకుండా ఇప్పుడు కఫ్తాన్ అచ్చంగా కుర్తాలా వచ్చేసింది. అమ్మాయిల కోసం మరిన్ని వెరైటీల్ని అద్దుకుంటూ నయా ఫ్యాషన్లలోకి చేరిపోయింది.

# సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా వై. విక్రమ్..

## తిరిగి పార్టీలో నియోజకవర్గం డివిజన్ కమిటీలు పునర్దన...



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్ లో సీపీఎం ఖమ్మం డివిజన్ మహాసభ ఘనంగా జరిగింది. ఏకగ్రీవంగా
మహాసభల్లో విక్రమ్ ఎన్నికయ్యారు.ఖమ్మం నియోజకవర్గం రాజకీయాల్లో జిల్లా పార్టీ సూచనలు మేరకు తనదైన శైలిలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారు.పాఠశాల స్థాయిలోనే విద్యార్థి సమస్యలపై పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ను వేదికగా చేసుకున్నారు. ఇంటర్మీడియట్ ఖమ్మంలోని సిద్ధారెడ్డి కాలేజీలో చేరి ఇక్కడ ఎస్ఎఫ్ఐ కి కళాశాల ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. తర్వాత ఖమ్మం టౌన్ %ంటఱ% ఉపాధ్యక్షుడుగా పని చేశారు నిత్యం విద్యార్థులతో మమేకమవుతూ విద్యారంగ సమస్యలపై పోరాడేవారు. 2000 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్న విక్రమ్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలనే మార్గంగా ఎంచుకున్నారు.
2002 సంవత్సరంలోనే ఈయనపై రౌడీషీట్ ఓపెన్ చేసి ఆనాడు ప్రభుత్వం నిర్బంధాలకు గురిచేసింది. 2002 నుంచి డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడుగా, టౌన్ కార్యదర్శిగా పనిచేశారు. ఈ సమయంలో పేదలకు ఇళ్లస్థలాల కోసం ఖమ్మం నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆమరణ నిరాహార దీక్షలో నాయకులు యర్రా శ్రీకాంత్ తో పాటు , %ణ్ఖీ×% ఖమ్మం టౌన్ కార్యదర్శిగా వున్న విక్రమ్ సైతం పాల్గొని దీక్ష చేశారు. పార్టీ నిర్ణయం మేరకు 2005 సంవత్సరంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాటి నుండి 10 ఏళ్ల పాటు ఆ బాధ్యతల్లో కొనసాగుతూ నగరంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడు. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో 2000లో జరిగిన విద్యుత్ ఉద్యమం జిల్లా సిపిఎం పార్టీకి ఎప్పటికీ మరువలేనిది. ఆనాడు %ంటఱ% నాయకుడిగా వున్న విక్రమ్ విక్రమ్ విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు .మయూరి సెంటర్ లో జరిగిన లాఠీఛార్జ్ లో గాయపడ్డాడు.వరంగల్ జైలుకు వెళ్లి వచ్చారు. 2014 సంవత్సరంలో జరిగిన భూ పోరాటంలో పాల్గొన్న విక్రమ్ రెండుసార్లు జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా పార్టీ బాధ్యతలు చూస్తున్నారు.బిజెపి, అనుబంధ సంఘాలు ప్రజల ఆహారపు అలవాట్లపై సాగిస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా 2014లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో పెద్దకూర పండగ నిర్వహించారు. దీనిలో విక్రమ్ కీలకంగా వ్యవహరించడంతో, ఆగ్రహంతో ఆనాడు బిజెపి శ్రేణులు విక్రమ్ స్వగ్రామం రావినూతలలోని ఆయన ఇంటిపై దాడికి ప్రయత్నించాయి. గత ప్రభుత్వంలో అనేక ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు అక్రమ కేసులు మొత్తం 14 కేసులు విక్రమ్ పై పోలీసులు నమోదు చేశారు. ఖమ్మం కొత్త బస్టాండ్ నిర్మాణంలో, పాత బస్టాండ్ ను తిరిగి ఓపెన్ చేయడంలోనూ అనేక పోరాటాలు చేశారు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై చేసిన పోరాటాలు చేశారు.సోషల్ మీడియా వేదికగా విక్రమ్ సంధించే ప్రశ్నలు నేటి రాజకీయ వ్యవస్థ పై ప్రజలను ఆలోచింపచేస్తున్నాయి.పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారియర్ లా పార్టీ కోసం పని చేస్తున్నాడు. నేటి యువతను సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులను చేసే విధంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగిస్తున్నారు.2002లోనే ఖమ్మం నగరంలో మంతెన సత్యనారాయణరాజుతో ప్రజలకు ప్రకృతి ఆహారపు అలవాట్లపై చైతన్య కార్యక్రమాలు %ణ్ఖీ×% ఆధ్వర్యంలో నిర్వహించేవాడు. నాలుగేళ్లపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. 2003 వ సంవత్సరంలో చేగువేరా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు 2004 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించారు.2017 నుండి బోడెపుడి విజ్ఞాన కేంద్రంతో కలిసి సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి శనివారం మెడికల్ క్యాంపును నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. బిపి, షుగర్ పేషెంట్లకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకి అందిస్తూ పేద మధ్యతరగతి వందలాది కుటుంబాలకు ఈ క్యాంపు ఉపయోగపడుతుంది . ఈ మెడికల్ క్యాంపులో ప్రతినెల సుమారు 700 మంది వైద్య సేవలను పొందుతున్నారు. బీపీ, షుగర్ మాత్రమే కాకుండా ప్రతినెల ఖమ్మం లోని ప్రముఖ హాస్పిటల్ వైద్యుల సహాయంతో ఇతర వైద్య సేవలు అందిస్తూ ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వుంటా నేడు ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ మరింతగా పెరగటానికి కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం, నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ సూచనలు మేరకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాల్లో గెలవడానికి తగిన ప్రణాళిక రూపొందిస్తామని ఈ సందర్భంగా వై విక్రమ్ పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల అధ్యయనం.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 8.**

ప్రజా సమస్యల అధ్యయనానికి క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే చేపట్టినట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య తెలిపారు. ఆదివారం పురపాలక సంఘ పరిధిలోని వివిధ వార్డుల్లో టూ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం. కార్యక్రమానికి లిటూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డిలి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పార్టీ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లి21వ వార్డుబృందానికి టూటౌన్ కమిటి సభ్యులు %ాఖ% తజ్జు,22వ వార్డు బృదానికి సిపిఎం పట్టణ నాయకులు హేమా నాయక్ సారద్యం వహించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం లోని 36వార్డులో సమస్యలు అధ్యయనం కోసం ఈ నెల 15వ తేదీ వరకు సిపిఎం బృంధాలు వస్తవి కావున పట్టణ ప్రజలు పార్టీ ప్రతినిధి బృందాలను సహకరించాలని కోరారు.పట్టణంలోని సరైన రోడ్లు, డ్రైనేజీ,విద్యుత్ దీపాలు కొన్ని బజారు లో మిషిన్ భగీరథ పైప్ లైన్ లేక, పాత మురికి కాలువ కూలిపోయి డ్రైనేజీ నీరు బయటి పోక, పురాతన ఇండ్లలో చెట్లు మొలిసి వాటిలో కోతులు ఉండటం తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పెన్షన్లు లు రాక వితంతువులు, వికలాంగులు, వృద్దులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణం లో 2014నుండి ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ఇండ్లకు ఇంటి నంబర్లు లేవని దీనితో ప్రజలు మీటర్లు లేక కరెంటు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది ఎదురుకుంటున్నారని వెంటనే ఇంటి నంబర్లు ఇవ్వాలని అన్నారుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమౌతున్నాయని అన్నారు. రాష్టంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చెయ్యాలనీ అన్నారు. పట్టణం లోని వార్డులలో సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు.వీటి పరిష్కారానికై సిపిఎం పార్టీ ప్రజలను కదిలించి దశల వారీగా సంబంధించిన అధికార కార్యాలయల ముందు ముట్టడి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్,పట్టణ కమిటీ సభ్యులు నక్క సైదులు, ఏరియా కమిటీ సభ్యులు మందుల మహేందర్, ఇల్లుటూరి లాలయ్య, శాఖ కార్యదర్శులు ఎండి. రషీద్, మాచర్ల భాస్కర్, ఈదునూరి రేణుక,భూక్యా రాజేష్, 25వ వార్డు బాద్యులు గాడిపల్లి వెంకన్న,గుండు సురేష్, రమేష్, అంజి ప్రభాకర్, మిట్టపల్లి శంకర్,కడారి మహేందర్, ఎల్లయ్య తదితరులు పాల్గున్నారు




# రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీపై...రేవంత్ రెడ్డి సర్కార్ ఎందుకు స్పష్టత ఇవ్వదు

## - మాజీ మంత్రి కొప్పుల

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 8 అక్షరం న్యూస్

కాంగ్రెస్ సర్కార్ పాలనలో వ్యవసాయానికి రేవంత్ రెడ్డి రూపంలో గ్రహణం పట్టిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు..మోసపూరిత 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు.. వాటిని నెరవేర్చకపోవడమే గాక ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపడం పై విడ్డూరంగా ఉందన్నారు..! ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రగల్భాలు పలికి రుణమాఫీ, పింఛన్, రేషన్‌కార్డు, ఆడబిడ్డలకు రూ.2,500, తులం బంగారం.. ఇలా ఏ ఒక్కటీ అమలుకాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత వ్యక్తమవుతుంది న్నారు..!కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దృష్టి మరల్చడానికి విజయోత్సవాలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిది.25 లక్షల మంది రైతులకు 20వేల కోట్లు మాఫీ చేశాంఇంతటితో 2 లక్షల లోపు రుణమాఫీ పూర్తయ్యిందని, ఎక్కడో ఒకరికో ఇద్దరికో తప్ప రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు..!చివరి విడతగా 3.13 లక్షల మంది రైతులకు రూ.2,747 కోట్ల రుణమాఫీని పూర్తి చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిచేసినట్టు స్పష్టం చేశారు రుణమాఫీ ప్రక్రియ ముగిసిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంతో ఎక్కువ మంది రైతుల్లో ఆందోళన మొదలైందన్నారు..!సర్కారు లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలి. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు విడతల్లో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు..ఈ లెక్కన ఇంకా 16.65 లక్షల మంది రైతులకు రూ.10,384 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉన్నది. లక్షల మంది రైతులకు రూ.వేల కోట్లు పెండింగ్‌లో ఉండగా రుణమాఫీ పూర్తయినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు.అలాగే రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు స్పష్టత ఇవ్వలేదో చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు.



# సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ కు గుర్తింపు.

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 8., అక్షరం న్యూస్.**

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియాకు అనుబంధంగా సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ను గుర్తిస్తూ సర్టిఫికెట్ అందజేశారు. ఏరియా కోఆర్డినేటర్ అన్నమనేని సుధాకర్ రావు అధ్యక్షతన ఆదివారం కరీంనగర్ పట్టనం లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బైరగుడి రవీందర్ ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్ చొప్పరి సుమన్ తో పాటు పలువురు సభ్యులతో కూడిన నూతన అసోసియేషన్ ఏర్పడింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సుల్తానాబాద్ అసోసియేషన్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వడంతో ఈ సంఘం పూర్తి బాధ్యతలో పలు సామాజిక సేవలతో పాటు, నడవండి, నడిపించండి, అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ముందుకు వెళతామని అధ్యక్షుడు బైరగోని రవీందర్ కార్యదర్శి మంద శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, భారతి, బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, పెంచాలా కిషన్, దాసరి అశోక్, గంగా తిరుపతి, వెంకటరెడ్డి, పెగడ పరశురామ్, ఎల్లె రాజు తదితరులు ఉన్నారు.



## విద్యుత్ శాఖ వాచ్ మెన్ అసోసియేషన్ ఎన్నిక.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 8, అక్షరం న్యూస్.**

పెద్దపెల్లి డివిజన్ ఎన్పీడీసీఎల్ వాచ్ మెన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సుల్తానాబాద్ లో ఎన్నుకున్నారు. మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన పూసల రాజ్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షునిగా ఈర్ల సదయ్య గౌరవ అధ్యక్షుడిగా దూడపాక పోయెలు కోశాధికారిగా వేణుగోపాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన రాజకుమార్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఉన్నతమైన బాధ్యతను అప్పజెప్పిన తోటి సహచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను అందరి సహకారంతో సమిష్టిగా కృషి చేసేందుకు ముందుకు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వేణు, గొడుగుల కొమురయ్య సది, క్రాంతి, ప్రభాకర్, ఓదెలు, సదయ్య, మైలారం తిరుపతి, వడ్డే రాజయ్య, కనపర్తి శ్రీనివాస్, సాయి, శంకరయ్య, పరశురాములు, మణికంఠ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ యువత రాజకీయ లోకి రావాలని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 / అక్షరం న్యూస్**

యువత రాజకీయాల్లో రావాలని ప్రజా సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల విజయం సాధించిన మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయి అధ్యక్షులకు ఆయన నివాసంలో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని అందరికీ అవకాశాలు కల్పిస్తుందని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ : -**




సోమవారంతేది 09-12-2024, రోజు మధ్యాహ్నం 12:00 నిమిషాలకు జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ యస్ వి కన్వెన్షన్ లో నియోజకవర్గంలోని టౌన్,ఐదు మండలాల లబ్ధిదారులకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్.యన్.గిరిధర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేయనున్నారు. కావున మీ గ్రామాలకి సంబంధించిన లబ్ధిదారులకు ఈ సమాచారం ఇవ్వగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ %ూ% ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనగలరు అని వారు విజ్ఞప్తి చేశారు.

## బార్ కౌన్సిల్ లో అడ్వకేట్ గా నమోదు చేసుకున్న మాలిపాటిల్ రజిని ప్రియ. తాజా మాజీ ఎంపీటీసీ



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్**

గతంలో ఝురాసంగం ఎంపీటీసీగా ఎన్నుకోబడిన మలపాటిల్ రజనిప్రియ బీదర్ లోని ఆర్వి బిడప్ లా కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. తాను ఎన్నో ఒడిదురుకులు ఎదుర్కొని ఈ ఉన్నత శిఖరాన్ని చేరుకున్నారని తెలిపారు మున్ముందు సమాజంలో యువతి యువకులు అందరూ ఉన్నతమైన చదువులు చదివి అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలిపారు ఇందుకు తన వంతుగా ఎలాంటి సమాచారం అయినా ఇవ్వడానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చట్టం పట్ల ప్రజలు అందరికీ అవగాహన కలగాలని తన వంతు సహాయం ఎల్లవేళలా చేస్తానని తెలిపారు. అదేవిధంగా తాను ఎంపీటీసీగా ఉన్నప్పుడు కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అందరితో కలిసి చేయడం ఆనందాన్ని ఇచ్చిందని అదే రీతిలో మున్ముందు అడ్వకేట్ వృత్తిలో కూడా తనదైన ముద్ర వేసుకుంటానని ఆ సంగమేశ్వరుని దీవెనలతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు ?.

## అలరించిన కవి సమ్మేళనం

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 /అక్షరం న్యూస్**

సంగారెడ్డి జిల్లా లో సాహిత్య రంజని సాహితి సంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం సెయింట్ ఆంథోనిస్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ప్రముఖకవి మహమ్మద్ షరీఫ్ రచించిన 'నీరాజనం' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖ అధిపతి ఆచార్య కసిరెడ్డివెంకట్ రెడ్డి మరియు ప్రముఖ సహస్రవధాని దోరవేటి చెన్నయ్య, డాక్టర్. మలుగుఅంజయ్య, పూర్వ మండలవిద్యాధికారి అంజయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా హాజరయ్యారు .వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కవులు, కళాకారులు తమతమ కవితగానంచేసినారు ఇందులో భాగంగానే జహిరాబాద్ ప్రాంతకవులైన డా.పెద్దగొల్లనారాయణ,డాకూర్ జైపాల్ , ప్రభాకర్ ప్రాణ్ పాల్గోన్నారు.దోరవేటి చెన్నయ్య కవి సమ్మేళన నిర్వహణచేస్తు..కవులు ఈనాటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తమతమ రచనలతో చైతన్య పరుస్తూ నిత్యం ప్రజా శ్రేయస్సు కోరుతూ ఉండాలని కవులు కూడా తమ రచనలు నిరంతరం మెరుగుపరుస్తూ గోప్పగోప్ప రచనలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పల్లెపెంటరెడ్డి ,పూసలలింగాగౌడు, సుబ్బలక్ష్మి,కోండాపూర్ లక్ష్మి,జవేరియా,నితిశ్ ,భానుప్రకాష్,లక్ష్మణ్, వివిధ ప్రాంతాల కవులు కళాకారులు మరియు సాహిత్యాభిమనులు తదితరులు పాల్గొన్నారు.



# సాంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





భద్రాచలం డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)

శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి దేశ విదేశాల నుండి భక్తులతో పాటు టూరిస్టులు అధికంగా వస్తుంటారని, వారికి గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం మరియు ఆదివాసి వంటకాల నిర్వహణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో నిర్మాణం చేపడుతున్న గడ్డి ఇండ్లను మరియు టూరిస్టులకు ఆదివాసి వంటకాలు మరియు కోయ కల్చర్ కు సంబంధించిన వస్తువులు అందించే స్టాల్స్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ట్రైబల్ కల్చర్ ఉట్టిపడేలా అన్ని హంగులతో తయారు చేయాలని అన్నారు. అలాగే బొజ్జిగుప్ప, నారాయణపేట గ్రామాలలో ప్రతి పాతకాలం ఇంటికి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన చిత్రాలు పెయింటింగ్ ద్వారా వేయించాలని, గ్రామంలో ప్రవేశించగానే వెదురుతో తయారుచేసిన కోయకల్చర్ సంబంధించిన వస్తువులు పర్యాటకులకు కనిపించాలని, ఆదివాసి వంటకాలు రాగి జావా, జొన్న జావా, ఆకుకూరల వంటకాలు టూరిస్టులు ఇష్టపడే విధంగా తయారు చేయాలని అన్నారు. సాయంత్రం బస చేసే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన వివిధ రకాల డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాట్లు చేయాలని, ట్రైబల్ మ్యూజియం మరియు బొజ్జిగుప్ప గ్రామానికి ప్రవేశించేముందు పూర్తి స్థాయిలో సోలార్ లైట్లు అమర్చి ఆ ప్రదేశం అంతా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మర్యాద పూర్వకమైన వాతావరణం టూరిస్టులకు కలిగేలా చేయాలని అందుకు గ్రామంలోని గిరిజనులు అధికారులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఈఓ శ్రీనివాస్, ఆర్ ఐ లు వెంకటేశ్వర్లు, నరసింహారావు, పంచాయతీ సెక్రటరీలు స్రవంతి, సురేందర్, ఏపీఎం హేమంత్ ని, ఏపీఎం హెచ్ఆర్డి నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక మూగబోయింది.

## ప్రసాద్ సంస్మరణ సభలో అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి









ఖమ్మం బ్యూరో డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)

ప్రజల పక్షాన రాజ్యాంగ బద్దమైన హక్కుల కోసం ప్రశ్నిస్తూ పోరాడే పోటు ప్రసాద్ మరణంతో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ మరణం ఓ షాక్ అని ఊహించని ఈ పరిణామం నుంచి కోలుకోవడం పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికరమేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి గురై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నారు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

తుదిశ్వాస వరకు పోరాడిన ప్రసాద్ : పువ్వాడ

పోటు ప్రసాద్ తుద్విశ్వాస వరకు ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ విద్యాభ్యాసం కోసం ఖమ్మం వచ్చిన ప్రసాద్ విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగారని కమ్యూనిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పలు సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటంలో ముందు భాగంలో నిలిచారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబం యావత్ పార్టీకి అంకితమై పనిచేసిందని సమాజ మార్పు కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం వెలకట్ట లేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కడ వరకు ప్రయత్నించడమే అత్యుత్తమ కమ్యూనిస్టు లక్షణమని ఆ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ ఉండాలని పువ్వాడ సూచించారు.

జిల్లా శాఖను ఆదర్శంగా నిలిపారు :పల్లా వెంకట రెడ్డి

కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేళ ఖమ్మం జిల్లా సమితిని రాష్ట్రంలోనే మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిపిన ప్రసాద్ మహెూన్నతుడని నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జన్మించిన పోటు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబానికి ఎనలేని చరిత్ర ఉందని ఆ కుటుంబ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదర్శవంతమైన విప్లవకారున్ని పార్టీ కోల్పోయిందన్నారు.

ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ప్రసాద్: ముప్పాళ్ల

ఆదర్శవంతమైన కమ్యూనిస్టులలో పోటు ప్రసాద్ ఒకరని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే. ఆయనకు ఇచ్చే నివాళి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్లో లౌక్యం ఉందని అదే సమయంలో బాధ్యతల విషయంలో రాజీపడే వాడు కాదన్నారు. ఈ సభలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, ఎ. వనజ, బాగం హేమంతరావు, పశ్య పద్మ, ఎస్ కె సాబీర్పషా, మహ్మద్ మౌలానా, గుమ్మడి నర్సయ్య, ఆవునూరి మధు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, పోతినేని సుదర్శన్, పోట్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

# గిరిజన దర్బార్ కి ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలి



భద్రాచలం డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)

సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# మట్టి ఇటుకులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం డిసెంబర్ 08 (అక్షరం న్యూస్)

మన గ్రామంలో దొరికే సహజ వనరులతో మట్టి, సున్నం, సిమెంటు కలిపి తయారుచేసిన ఇటుకలతో మనకు కావలసిన హంగులతో ఇంటిని మొదలుకొని వివిధ కట్టడాలు నిర్మించుకొని గాలి వెలుతురు సక్రమంగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక తక్కువ పెట్టుబడితో అందమైన నివాస గృహాలు కట్టుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా మంచి మన్నిక కలిగిన నిర్మాణాల కొరకు తయారు చేస్తున్న మట్టి ఇటుకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా పది కాలాలపాటు జీవించవచ్చని అన్నారు. మట్టితో తయారుచేసిన ఇండ్లు, టాయిలెట్లు బాత్రూములు, అంగన్వాడి సెంటర్లు ప్రతిదీ మనకు ఇష్టమైన పద్ధతిలో నిర్మించుకోవచ్చని, వీటిని నిర్మాణానికి ఏమీ అంత ఖర్చు కాదని, సహజంగా ప్రతి గ్రామంలో చెరువులు, వాగులు, సెలయేర్లు పరిసరాలలో రకరకాల రాళ్లు లభ్యమవుతాయని, మన పంట పొలాల్లోనే మనకు కావలసినంత మట్టి దొరుకుతుందని, ఇటికల తయారీకి 9 బొచ్చల మట్టి, ఒక బొచ్చే సిమెంటు, ఒక కేజీ తెల్ల సిమెంటును కలిపి కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని వెదురు కర్రలతో మనకు కావలసిన రీతిలో అందమైన ఇంటి నిర్మాణాలు తక్కువ సమయంలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. మట్టి ఇటుకల తయారీ గురించి గతంలో కొంతమందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ తీసుకున్న గిరిజనులు వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించి మట్టి ఇటుకలు తయారు చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా వారి వారి గ్రామాలలో మట్టి ఇటుకలు తయారు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ముందుకు వచ్చే గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. మట్టితో తయారుచేసిన ఇండ్ల వల్ల అన్ని కాలాలలో వాతావరణం అహ్లాదకరంగా ఉండి ఎటువంటి రుగ్మతలు దరిచేరకుండా మంచి ఆరోగ్యంగా జీవించవచ్చని, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా ప్రమాదం సంభవించిన ఇటువంటి గృహాలలో నివసించే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం అనేది జరగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జీఎంని సన్మానించిన ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి

**నూతన జేకెఓసి బొగ్గు తీసేపనులు సింగరేణి ద్వారా తీయాలి.**

**ఇల్లందు మనుగడకు కృషి చేయాలి ...మిరియాల రంగయ్య**
**ఓసి నిర్వాసితులకు మెరుగైన పరిహారం చెల్లించాలి..కె సారయ్య**

ఇల్లందు, డిసెంబర్ 08 (అక్షరం న్యూస్) :

ఇల్లందుఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆద్వర్యంలో ఆదివారం ఇల్లందు ఏరియా నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన జీఎం వీసం కృష్ణయ్య ని మర్యాద పూర్వకంగా ఎఐటియుసి కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య కలిసి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎఐటియుసి వివిధ మైన్స్ డిపార్ట్మెంట్ డెలిగేట్స్ కాంట్రాక్టు వర్కర్స్ కృష్ణయ్య ఘనంగా సన్మానించారు అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కెసారయ్య,పలు అంశాలపై జీఎం తో చర్చించారు. నూతన జెకె ఓసి ప్రాజెక్టును త్వరగతిన ప్రారంభించాలని,బొగ్గు తీసే పనులు ప్రైవేటు వారితో కాకుండా సింగరేణి ద్వారా పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి యండినజీర్అహ్మద్,ఉపాధ్యక్షులుదాసరిరాజారామ్,బ్రాంచిసహయకార్యదర్శికొంగరవేంకటేశ్వర్లు,క్లర్కల్ స్టాఫ్ నాయకులు షెక్ ముస్తఫా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు లచ్చిరామ్, పి యుగేందర్, నూనె శ్రీనివాస్,బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కాశ్రీనివాస్ ,తిరుమల రావు ,సిద్దార్థ్ ,పాపారావు,బానోత్ బాలాజీ, దాట్ల శ్రీకాంత్ ,మోషీన్ అహ్మద్ ,చాంద్ పాష ,జక్కుల శ్రీనివాస్ ,భూషమమ్ ,షబ్బీర్,తిరుపతి,బట్టురవి ,మోగారాజ్ ,అనీతసిస్టర్ ,చెరుకు సారయ్య, అబ్దుల్ గఫార్ ,కాంట్రాక్టు వర్కర్స్ కనకతార, ఎం శ్రీనివాస్ ,తరున్ పాసి ,రవిశంకర్, దాట్ల సుమన్ ,శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.....



# ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట 8 డిసెంబర్ (అక్షరం న్యూస్)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ప్రజా పాలన సందర్భంగా ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు. ఆదివారం రోజున మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గం ఎనిమిది మండలాల నుండి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెద్ద ఎతున్న హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలో ఆవిష్కరించారు ఆ తర్వాత, ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా మిత్రుల సమక్షంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడిన అనంతరం ఆలేరు నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ వారు అందజేసిన సలహాలు సూచనలు స్వీకరించారు.ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి.3.5 కోట్ల రూ.లకు పైగా లబ్ది పొందారన్నారు.ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు. ప్రయాణించి.36 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారన్నారు.

గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా 12 కోట్ల రూ.లకు పైగా లబ్ధి పొందారు.రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు 236 కోట్ల రూ. లబ్ది పొందారన్నారు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.


చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారాని.ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి 7.50కోట్ల రూ. చెక్కులు అందించడం జరిగిందన్నారు.ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు %ూాజ% లు అందించడం జరిగిందన్నారు.

ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, 20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.

నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు 210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.

ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు.ఆటోలు పునఃరుద్దరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)అఖండ దీపారాధన మరియు కొబ్బరికాయలు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.

యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా మిత్రుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు..



# ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజా సేవా చేయాలి

**అధికారం శాశ్వతం కాదు.. అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదు**

**పత్తి పంట కు ఐదు వందల బోనస్ ఇవ్వాలి..**


**ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్**



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 / అక్షరం న్యూస్**

ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజా సేవా చేయాలి అధికారం శాశ్వతం కాదు.. అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదు అని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సిద్దిపేట ఎంఎల్ఏ, మాజీ మంత్రి హరీష్ రావు పై అక్రమ కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు .ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఐదు సం రాలు ప్రజా సేవా చేసి ప్రజల కోసం పనిచేసి ప్రజల మోప్పుపొందాలని ..కానీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం సమంజసం కాదన్నారు.. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఏటా లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తామని,317 జీవో రద్దు చేస్తాం అని, ఆ మాట ఎత్తడం లేదు అని అన్నారు. ఉద్యోగులకు ఇచ్చే పెండింగ్ డి ఏ లు ఏమయ్యాయి అని అన్నారు, 2 లక్షల రుణ మాఫీ ఎడది పూర్తయిన అన్ని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టీ రుణమాఫీ పూర్తి అయ్యింది అని రేవంత్ తప్పించుకుంటున్నారు అని, ప్రతి సంవత్సరం మూడు పంటలకు రైతు భరోసా ఎకరాకు 15 వెలు ఇస్తాం అని మాట తప్పారు అని మహిళలకు 2500 ప్రతి నెల ఖాతా లో వేస్తం,అని వృధ్యప్య పెన్షన్ 4వెలు ,వికలాంగులకు 6 వేలు అని చెప్పి, విద్యార్థినులకు సైకిళ్ళు అని,అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రతిపక్షాలను టార్గెట్ చేసి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికం అయిన చర్యగా అభివర్ణించారు.. పండిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర తో పాటు 500 బొనాస్ ఇస్తాం ఆనీ ఎన్నికల మెనిపోస్టో లో పేర్కొని ఆరు గ్యారంటీ 420 హామీల కర పత్రాలు పట్టుకొని తిరిగి ఇప్పుడు ఈ సంవత్సరం ఆకాల వర్షల వల్ల జహీరాబాద్ డివిజన్ పరిధిలోనే కాక సంగారెడ్డి జిల్లా లో పెద్ద మొత్తంలో సాగుచేసిన పత్తి పంట భారీ వర్షాలకు దెబ్బతిని ఎకరాకు ఐదు క్వింటల్లు దాటి గిట్టుబాటు అవ్వడం లేదు, అని ఆకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన ఒక్క రూపాయి నష్ట పరిహారం ఇవ్వక పోగా పండిన పంటకు ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు చేసి మద్దతు ధర తో పాటు ఐదు వందల బోనస్ అందజేయాలి అని డిమాండ్ చేశారు. ఈ జిల్లా నుండి ఉన్న మంత్రి దామోదర రాజనర్సింహా చొరవ తీసుకుని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం లకు ఒప్పించి పత్తి పంట 7500 మద్దతు ధర తో పాటు 500 బోనస్ అందేవిధంగా చూడాలి అని ,మా ఉమ్మడి జిల్లా రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు...ఈ సంవత్సరం ప్రభుత్వం రైతు భరోసా జూన్ లో వేయక పోగా రైతులు ప్రైవేట్ వడ్డిదరుల వద్ద అప్పుచేసుకొని , అటు రుణమాఫీ కాక ఇటు రైతు భరోసా పైసలు ఇవ్వక రైతుల పరిస్థితి అగమ్యచరంగా ఉంది అని అన్నారు. ఐదు సం,, రాల నుండి కారోన లాంటి కష్ట కాలంలో లో 2 సం రాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వానంగా ఉన్న కూడా ,రైతు కుటుంబం సంతోషంగా ఉండాలని ముందు రైతు బంధు ను వేయడం జరిగింది. అని అన్నారు. పండిన ప్రతి పంట చివరి జింజ వరకు. సి సి ఐ ద్వారా కొనుగోలు చేయడం జరిగింది అన్నారు..10 సం రాల కంటే ముందు ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉన్న పరిస్థితులే ఇప్పుడు ఉన్నాయి అని అన్నారు. .. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుందుడుకు చర్య ల వల్ల ఐటి పరిశ్రమలు పెట్టుబడి పెట్టాడని ముందుకు వస్థలేవు ఆనీ ఐటి లో అగ్రభాగానికి ఎదుతున్న తరుణంలో ప్రభుత్వం చేస్తున్న చర్య ల వల్ల అన్ని రంగాల్లో కూడా పట్టణ ప్రాంతాల్లో సంవత్సరం నుండి ఏ వ్యాపారం నడవక ఆర్థిక మాంద్యంతో వ్యాపారులు బిక్కుబిక్కుమంటున్నారు అని పేర్కొన్నారు.. ప్రజాస్వామ్యంగా ఎన్నికయిన ప్రభుత్వం ప్రజాల మొప్పు పొందాలి.. అధికారం కుఅట్టబెట్టేది ప్రజలు అని ఐదు సం రాలు మీ ఎన్నికల హామీలు , జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వచ్చి వారు చెప్పిన ఎన్నికల హామీగా పేర్కొంటూ అమలు చేస్తాం అని పేర్కొనడం తో అధికారం కట్టబెట్టారు అని అన్నారు. ఇదే ఎన్నికల హామీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం అక్కడ రాహుల్ ప్రచారం చేసిన అక్కడి ప్రజలు చికొట్టారు అని మర్చిపో రాదు అని, అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల మొప్పు పొందాలి అని బి ఆర్ ఎస్ పార్టీ పై రోజు మంత్రులు ,సిఎం నిందలు వేయడం మని ప్రజల కోసం పనిచేయాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం అనే తెలంగాణ లోగో మారుస్తాం అని, రవాణా శాఖ వాహన రజిస్ట్రేషన్ లో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఇప్పటి వరకు 10 సం రాలు టీ ఎస్ పెర వాహనాలు రిజిస్ట్రేషన్ జరిగాయి. ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం దాన్ని టీ ఎస్ నుండి టీ జీ గా మార్చారు.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఉద్యమ కారులు , మేము తెలుగు తల్లి పిల్లలం కాదు. తెలంగాణ తల్లి పిల్లలం,, మాకు తల్లి ప్రేమ దొరుకుతలేదు.. మా రాష్ట్రం మాకు కావాలి,, మ హక్కులు, నిధులు,నియామకాలు మాకు కావాలి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ వివక్షకు గురవుతున్నం మ తల్లి తెలుగుతల్లి కాదు,తెలంగాణ తల్లి అని ఉద్యమకారులు రాష్ట్ర సాధనలో భాగంగా రాత్రికి రాత్రి అక్కడక్కడ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, జయశంకర్, కాళోజీ, దాశరథి స్ఫూర్తితో నెలకొల్పారు.అని అలాంటి విగ్రహాన్ని మార్పులు చేర్పులు ప్రభుత్వం చేయడం తగదన్నారు.. 1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి ప్రభుత్వం అప్పటి కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండి అప్పటి దేశ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ నేతృత్వంలో ఉన్న భారత మాత విగ్రహం నేటికీ అదే విధంగా ఉంది అని , భారత దేశం కేంద్ర ప్రభుత్వం లోగో కూడా అలాగే ఉంది అని ,వాటికి ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా మార్చలేదు అని ,బేషాజలకు పొయ్యి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రతిష్ఠ ధిగజరుస్తున్నారు. అని, మార్పు ఇది కాదు అని ,మార్పు అంటే తెలంగాణలో కేసీఆర్ రైతుల కోసం ఎకరాకు 10వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తే రైతుల ముఖాల్లో చిరునవ్వులు వెలిశాయి అని మీరు 15 వెలు ఎకరాకు ఇస్తాం అన్నారు అవి ఇవ్వండి. ఆడ పిల్లల పెళ్ళీలు బారం కాదు అని లక్ష కళ్యాణ లక్ష్మి పెర ఇస్తే మీరు లాక్షతో పాటు తులం బంగారం ఇస్తాం అన్నారు అవి ఇవ్వండి.. తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయండి కానీ మార్పు అంటే ,విగ్రహాలు,లోగోలు, పేర్లు మార్చినంత మాత్రాన తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని అన్నారు..మంచి పనులు చేసి ప్రజల మెప్పు పొందాలని అన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్



**సంగారెడ్డి/ జహీరాబాద్ / డిసెంబర్ 8 / అక్షరం న్యూస్**

బీదర్ లావణ్య కన్వెన్షన్ హాల్ లో జరిగిన సిద్ధ రెడ్డి – నందినిలి గార్లా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవీందర్ ,మల్గి మాజి సర్పంచ్ మారుతి ,మాజి ఎంపీటీసీ శ్రీపతి ,యువ నాయకులు ప్రవీణ్ పాటిల్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని అనాధ ఆశ్రమమ్‌లో చేర్పించిన పోలీసులు



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 8 / అక్షరం న్యూస్**

ప్రభుత్వాసుపత్రి సూపరింట్ వినతి మేరకు గత సంవత్సరం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ లోనీ చెట్టు కింద ఉంటూ యాచిస్తూ జీవనం గడుపుతున్న వృద్ధ మహిళ యొక్క వివరాలు సేకరించాలని జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కి లెటర్ పంపగా,త్వరాగ స్పందించి అట్టి మహిళ మరాఠీ భాషలో తన పేరు మంజు తాయి అని, ఆమె మహారాష్ట్రలోని పండరిపూర్ ప్రాంతానికి చెందినదిగా ఆమె కుటుంబీకులే ఆమెను ఆమె దగ్గర ఉన్న ఆస్తిని మొత్తం తీసుకొని వదిలేసినట్టుగా చెబుతూ కుటుంబ వివరాలు పూర్తిగా తెలుపుటకు నిరాకరించడంతో మరియు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పడుతున్న ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఆదివారం ఆమెను పోలీసు ఏస్కార్ట్ తో అమ్మానాన్న అనాధశ్రమానికి, హైద్రాబాద్ కు తరలించడం జరిగిందని ఒక ప్రకటన లో తెలియజేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

**మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్.**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 8 డిసెంబర్/ అక్షరం న్యూస్:**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడపలో ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చాం దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10440 కోట్లు చెల్లించామని, గతంలో గిట్టుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్ లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేపర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గోరె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలిల్, లడ్డా , మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా రథోత్సవం.



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ :**

పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం శ్రీ సాయిబాబామందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయినామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు.బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు ఒంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్

**పాల్వంచ డిసెంబర్ 08 అక్షరం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఉదయం తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఈ. శ్రీధర్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పూర్ణకుంభంతో స్వాగతం వలికారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు మరియు అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు. దేవాలయ ఆవరణలో నిర్మాణంలో కల శ్రీ శివాలయం, అన్నదానసత్రం, కమ్యూనిటీహాల్ నిర్మాణపనులను వరిశీలించారు.

పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.




## ఏజెన్సీలో జెడి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

## ఉచిత హెల్త్ క్యాంప్ కి విశేష ఆదరణ

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 8 /అక్షరం న్యూస్ :**

జెడి ఫౌండేషన్ మరియు అంబికా మొబైల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో స్థానిక నన్నపనేని హైస్కూల్లో, ఖమ్మం శ్రీ సాయి ఈఎన్టి హాస్పిటల్ వారిచే హెల్త్ క్యాంప్ కి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంప్ ని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ మరియు, ధనికొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారస్తులు హార్లిక్స్ సుబ్బారావు ప్రారంభించారు. ఉదయం నుండే పలువురు ప్రజలు ఈ క్యాంప్ నందు పేర్లను నమోదుచేసుకొని, వివిధ రకాల సమస్యల కి డాక్టర్లకి వివరించి, ఈ క్యాంప్ నందే ఉన్న ఉచిత పరీక్షలు, ఎండోస్కోపి, షుగర్ టెస్ట్ లు చేయించుకొని,ఉచితం గా మందు లు కూడా తీసుకున్నారు.. 250 మంది కి పైగా ప్రజలు ఇక్కడ పరీక్షలు చేయించుకొని మందులు తీసుకొన్నట్లు జేడీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.. ఈ క్యాంప్ నందు శ్రీ సాయి ఈ ఎన్ టి డా. సామల అమరనాథ్, స్వయంగా పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా డా. అమరనాథ్ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి సహకారాన్ని అందించిన జేడీ ఫౌండేషన్ కి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ కి, అంబికా మొబైల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.. ప్రతి గ్రామానికి ఇటువంటి మెడికల్ క్యాంప్ లు అవసరం ఉందని, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబికా మొబైల్స్ అధినేత శ్రీ గొంప సురేష్, జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, పవన్ కుమార్, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, రేసు వెంకటేశ్వర్లు, దిలీప్, నాగేశ్వరరావు. లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## మేమెంత శాతం ఉన్నామో మాకంత వాటా ఇవ్వాల్సిందే.

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 8/ అక్షరం న్యూస్ :**

రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి తాళ్ల రవికుమార్ బండ నాగేశ్వరరావు అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో (33 కులాల కన్వీనర్ల) వారు పాల్గొని మాట్లాడుతూ

ఈ 75 సంవత్సరాలనుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 %రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీంను వెంటనే తొలిగిచాలని ధీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులుబోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు కొమ్మనాపల్లి రమణ ఏకుల రామచంద్రరావు ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609